Regd No. N. 45 / M. 3813

102632

వెల ఒక అణా

మా ప్రచురణములు

గోలకొండ కవుల సంచిక ౧౦/-
గద్యోపాఖ్యానము ప్రాచీన విధి } ౪ అ.
ఉచ్ఛ్వలితీసూద నాటకము ౧ ,,
నిజాంరాష్ట్ర పరిపాలనం ౪ ,,
ధరలన్నీ చాలతగ్గింపబడినవి,
గోలకొండ పత్రికాలయం

గోలకొండపత్రిక

ప్రతి సోమ గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

హిందువుల పండుగలు
కర్త
సు. ప్రతాపరెడ్డి
౩౦౦ పుటలు ౫ రూపాయలు
రు ౧ ||| మాత్రమే,
మేనేజరు గోలకొండపత్రిక

సంపుటము ౧౬ ★ హైద్రాబాదు, దక్కన్. శా. శ. ౧౮౬౩ వృషసం॥ర పుష్యశు॥ ౪ (౧౯-౩-౧౩౫౧ ఫ.) సోమవారము సంచిక ౬౪

బ్రిటిషు బోర్నియో దీవిపై జపానీయుల ప్రవేశము

పోర్చుగీసుదీవి మాకావోలోకూడ దిగిరా?

మలయాలో జపానుసేనల పురోగమనము

ఈడిసెంబరు ౧౫ వతేదినుండి ౧౭ వతేది వరకువచ్చిన జపానుయుద్ధవార్తలలో క్రొత్తగా గమనించదగిన ముఖ్యవిశేషము జపానుసేనలు బోర్నియోదీవియందు బ్రిటిషువారి పరిరక్షణమున సారావక్ రాష్ట్రమందు మిరి అను రేవు ప్రాంతమందు అనుచోటు అలో దిగినవనుట—ఆరాజ్యమందు పెట్రోలుగను లున్నవి. వాటినుండి తైలముతీయు యంత్రములను ధ్వంసముచేసి బ్రిటిషువారు అక్కడినుండి అంతకు పూర్వమే వెళ్ళిపోయియుండిరి.

దీనితర్వాత ముఖ్యమైనవిశేషము పోర్చుగీసు ప్రభుత్వమువారిదగు మకావో అనుదీవిని జపాను సేనలు ఆక్రమించినవనునది— ఈదీవిహాంగుకాంగు నకు పశ్చిమదిశన ౪౫ మైళ్ళదూరములోనున్నది— పోర్చుగీసు ప్రభుత్వాధికారులు ఇది అబద్ధమను చున్నారు. లండనులో బ్రిటిషు అధికారులకు ఈవిషయమైనసంగతి ఏమియు సరియైనది తెలియు లేదట.

ఇదేయుద్ధమునకు సంబంధించిన తరువాతి ముఖ్యాదంశముకూడ గమనించదగినదే— డిసెంబరు ౧౬ వతేదిన జపానుదేశపు పార్లమెంటు అగు "డయట్" అనుసభలో విదేశాంగమంత్రి టోగో గారు రష్యాతో జపాను గావించుకొనియున్న తటస్థ్యపు ఒడంబడికకు తాముబద్ధులమైయుండ గలమని రష్యాప్రభుత్వమువారు ఆసీమారులు చెప్పియున్నారనగనూ జపానుదేశపు ఉత్తరపు సరిహద్దువద్ద రష్యామైపురక్షణకై జపానుప్రభుత్వమువారు క్రొత్తగా విచారించవలసిన శ్రద్ధ అనవసరమని చెప్పినను, తూర్పుఆసియా ప్రాంతమందు రష్యావారి సేనలు సాయుధముతో ఎక్కువగా కవాతు చేయుచున్నవనుసంగతిలో ఒకవిశేషమండి లేదనవలెనని చైనాలోవారును అమెరికావారి ఫిలిప్పైనుదీవులలో సోవియటుయుని లాడ్వీపవువార లునూతలంచుచున్నారు—

ఇకమలయాలో యుద్ధగతి పరిశీలించతమ ఈవిషయమున ఈడిసెంబరు ౧౬వ తేదిన సింగపూరులో బ్రిటిషుఅధికారులు చేసినప్రకటనలోని ఈవాక్యముగమనించదగినది—"ఇంతవరకుజరిగిన యుద్ధకార్యములయందు ఒకవిశేషలక్షణమేమన గా, జపానీయసేనలు మహావేగముగ పట్టుతో ముందుకుచొచ్చుకొనిపోవుట, ఎంతఎక్కువ నష్టము లనుకూడ లక్ష్యముచేయుటలేదు." ఇంతేగాక మలయా పరిపాలనాధికారి అగు గవర్నరు, సర్ షెన్టన్ థామస్ గారు డిసెంబరు౧౭వ తేదిన సింగపూరునందు జరిగిన మలయా శాసనసభ సమావేశమందు ఉపన్యసించుచు చెప్పిన మాటలుకూడ గమనించదగినవి. "(జపాను) మొదట ఆకస్మికముగా దెబ్బ వేయుటవలన పరిస్థితులు మనకుకష్టమైనవి— అవి మేమనుకొనినట్లుకాలేదు. మాకుకొన్ని అనుకోనట్లు జరిగినవి—అట్టివి ఇంకను జరుగవచ్చును— జపానీయులదండయాత్రకు ప్రతిఘటన చేయకుండుటకు థాయిలాండువారి సఖ్యము మలయా ఉత్తరసరిహద్దు రక్షణయందు మనలను చింతించవారిల నుగ జేసినది— థాయిలాండు తాను తటస్థముగ నుండునని చెప్పగా ఆమాటను మనము మహాపవిత్రముగ భావించి గౌరవించితిమి— కాని థాయిలాండు ఇపుడు జపానుసేనలను తన భూమిమీదుగా పోనిచ్చుటవల్ల మన కెడాపై జపానీయులు పెద్దపోటువేయుటకు అవకాశమేర్పడినది—" ఇవివారిమాటలు—కానికెడాకెంటకే వారు "సింగపూరుమాత్రము పడిపోరాదు. అది పడిపోదు, అని శపథముచేసినారు. కెడాలో ఏమి జరుగునో దానినిబట్టి హాంగుకాంగు ఏమగునో చెప్పవలసియున్నదని అగవర్నరుగారుచెప్పిరి—తుదకుఆ శాసనసభవారిచే మలయాలో బ్రిటిషువారి ప్రభుత్వమునకు ద్రోహమైన పనులను చేయువారలకు మరణదండనవిధించు శాసనము ఆమోదించబడెను,

కాబట్టి మలయాగవర్నరుగారు చెప్పినమాట ప్రకారము కెడావద్దస్థితిఎట్లున్నదో చూచెదము— ఈగవర్నరుగారు థాయిలాండు మాటలను బ్రిటిషువారునమ్మి థాయిలాండుతో లేకివారుపోలేదని చెప్పిరిగదా! క్రొత్తఢిల్లీను డి "ఆసోసియేటెడు ప్రెస్సు"విలేఖరి డిసెంబరు౧౮వ తేదిన తెల్పినసంగతియేమనగా పంజాబునుండియు, బొంబాయినుండియువోయిన బ్రిటిషుసేనల దళములు మలయాలోనిక్రోనుండి థాయిలాండులోనికి పోయి కెడా, పెరకుఅనుచోటులమధ్య కొదిగాఏర్పడు థాయిలాండ కోసనుండి పెనాంగుకరసు పోవురోడ్డును జపానీయులకు ఉపయోగించకుండచేయుటకై చేయవలసినప్రయత్నములన్నిటిని చేసిరట— ఈవిధముగపోయిన బ్రిటిషుసేనలు కెడ్డఅనుచోట ఎదురువచ్చిన జపానుసేనలను తరిమివేసి తర్వాత తాము వెనుకకు మరలివచ్చివేసినవి.

మలయాలో వాయువ్యదిశన కెడాఅనురాజ్యమున్నది— ఇక్కడి దక్షిణభాగమందు తీవ్రయుద్ధముజరిగినతర్వాత తుదకు బ్రిటిషుసేనలు అక్కడి నుండియు కెడ్డీ రాష్ట్రమునుండియు లేచి దక్షిణముగా ౩౦ మైళ్ళదూరమునకు పోయి సింగ్రిక్రియా అనునదికి దక్షిణమునచేరి, అక్కడ జపానుసేనలనుఎదిరించుటకు సన్నాహములను చేసికొనుచున్నవి. ఇందువల్లఇపుడుపెనాంగుకు మలయాప్రధానభాగముతో సంబంధమువిచ్ఛిన్నమైనది. ఈవిధముగజరుగుటకు యాటపవిలేఖరి చూపించుచున్న కారణమేమనగా జపానువారలసేనలు విమానబలము, యంత్రసామగ్రులుకూడ బ్రిటిషు వారివాటికంటె చాలఎక్కువగానుండుట యొకటి, జపానువారును ఎంతనష్టములైనను లక్ష్యము చేయకుండమందుకు మహావేగముగా సాగిపోవుచుండుటఇంకొకటి, బ్రిటిషువారిసేనలతోని దళములు మలయాలో భిన్నభిన్నస్థానములలోనున్నట్టివి ఒకదానితోనొకటి సుకరముగా సంబంధమును ఉంచుకొనజాలకుండపోవుట యొకటి.

ఈమలయాలో ఈశాన్యదిశన కేలంటన్ ప్రదేశమందు డిసెంబరు ౧౭వతేదిన బ్రిటిషుసేనలు జపానుసేనలు పైబడుటకు వచ్చినపుడు వాటిని తరిమివేసినవి,

డిసెంబరు ౧౭వతేదిన పెనాంగుపై జపానువారివిమానాలు దాడిచేయుటకు వచ్చినపుడు ౪ జపానీయవిమానములు బ్రిటిషువారిచే క్రిందికి కూల్చబడినవి. ఈపెనాంగుఅనునది మలయాపడమటితీరమునకుంకు మాఓడరేవు—దీనికి జపానువశీలిపురు ౧౦ మైళ్ళ దూరములోనున్నది.

ఇకహాంగుకాంగులో జపానుసేనల గతులను గమనించెదము. ఇక్కడ బ్రిటిషువారు చైనాప్రధానభూమియందలి కౌలూనునుండి డిసెంబరు ౧౧-౧౨ తేదులలో లేచిపోయినారు. కౌలూనులో జపానుసేనలు వచ్చిచేరినవి— జపానుసైనికాధికారులు హాంగుకాంగులో బ్రిటిషు గవర్నరును లొంగిపోవలసినదని రెండుసార్లు తెలియబరచినను, ఆయనలొంగనిరాకరించెను—అందుపైయిపుడు హాంగుకాంగును చుట్టును ముట్టడివేయుటకు జపానువారలుద్దేశించి ప్రతిరోజును దానిపై విమానములనుండియు, నౌకలనుండియు బాంబులను ఫిరంగులను వేయుచున్నారు. జపానుసేనల వెనుక చైనీయులసేనలు తమకుచేతనైనవత్తిడి కలిగించుచున్నవి. చైనీయులు కాంటనుకుదక్షిణమున పోరాటముసాగించుచున్నారు, ఒకచైనీయ సైనికదళము కాంటనుకు కాంటను— కౌలూను రైలుబాటను మధ్యనుండు ప్రదేశమందుండు జపానీయసేనలపై దెబ్బవేయుచున్నది— మరొక చైనీయదళము కాంటనుకు ఈశాన్యదిశన నుండి జపానుసేనలమీదికి పోవుచున్నది— చౌకల్ ప్రాంతమున ఒక ముఖ్యపట్టణము చైనీయులకు డిసెంబరు౧౫వతేదిన వశమైనది— చైనావారికి ఇంకను అనేకములైన ముఖ్యస్థానములు చిక్కినవట— హాంగ్చౌసముద్రముపైనున్న జపానీయులపై చైనావారలు దెబ్బలువేయుచున్నారు— ఇంతజరుగుచున్నను జపానువారలు డిసెంబరు౧౫వతేదిన హాంగుకాంగులో మూడుచోట్ల అడుగు పెట్టిరిమని ప్రకటించినారు.

షాంఘాయివద్ద కోషింగునూచా ప్రాంతమునకున్న శత్రువుపైకూడ చైనీయులు దెబ్బలువేయుచున్నారు.

తూర్పుచేకియాంగు రాష్ట్రమందు ఆగ్నేయ వాయువ్యదిశయందు కొండలలోనుండు కౌక్సానులో జపానుసేనలను చైనాసేనలు ఒకవారము రోజులనుండి ముట్టడివేసిపోరాడుచున్నవి— ఈ తూర్పు చేకియాంగురాష్ట్రమందు ఇతరస్థానములలోకూడ చైనావారలు జపానువారలపై దెబ్బలు వేయుచున్నారు.

దచ్చివారి సుమెత్రాదీవిపైకి డిసెంబరు ౧౫వ తేదిరాత్రి కొన్ని విమానాలు వచ్చిపోయెనుగాని నష్టమేదియుకలుగలేదు—ఇవిజపానీయ విమానాలైయుండునని అనుమానించినారు—న్యూగినీ ఈశాన్యసముద్రతీరమున కరిక్ అనుచోట మీదికి జపానీయవిమానాలు డిసెంబరు౧౭వ తేదిరాత్రి రాగా దచ్చివిమానములు వాటినితరిమివేసినవి— బోర్నియోను మలయాకును మధ్య పెరాంపాఅను డచ్చిదీవిగలదు— దానిపైకి జపానీయవిమానాలు డిసెంబరు౧౭వతేదిరాత్రి వచ్చి బాంబులువేసినందువల్ల రంపుదీవిమరణించిరి—మూడుమందికి ఉపద్రవకరములైన గాయములైనవి— దచ్చివారి విమానమొకటి మిత్రపద్ధతిపబడుచున్న జపానీయసేనలకు రక్షణకొరకైయుండిన క్రూయిజరునౌకపై డిసెంబరు౧౬వతేదిన బాంబులనువేసెనట. అనౌకతగులబడిపోయినదట.

డిసెంబరు ౧౬వతేదినాడు దక్షిణబర్మాలో టెనాసరింపైకి శత్రువిమానములువచ్చుచున్నట్లు హెచ్చరికజరిగినట్లు వార్త వచ్చినదికాని విమానాలువచ్చినట్లు గాని బాంబులను వేసినట్లు గాని వార్తరాలేదు. బర్మాదక్షిణపుకొసన విక్టోరియాపాయింటునుండి బ్రిటిషుసేనలు లేచిపోయిన తర్వాత అచోటిని జపానుసేనలు ఆక్రమించుకొన్నవనువార్త, తర్వాత అచోటిని జాటినిముంచుకపోయినసంగతి ఏమియుతెలియలేదు—

ఇకఅమెరికావారి ఫిలిప్పైనుదీవులపై జపానువారియుద్ధముయొక్కగతిని చూచెదము. ఇక్కడ భూమిపైయుద్ధము మనిలాదీవిపై లూజాను ప్రాంతమునజరుగుచున్నది—కాని ఈపోరాటము చప్పబడినట్లున్నది—ఈఫిలిప్పైనుదీవులపై విమానదాడులుకూడ చప్పబడినట్లున్నవి—ఇదివరలోజపానీయవిమానాలు ఈదీవులపై చేసిన దాడులవల్ల అమెరికావారినౌకలకు నష్టమేమియుకలుగలేదని అమెరికానౌకాశాఖవారు ప్రకటించినారు. వేకదీవి, మిడ్వేదీవికూడ జపానుసేనలను ప్రతిఘటించుచున్నవి డిసెంబరు ౧౭వతేదిన మనిలాసముద్రసమీపమున ఒకస్టీమరు మందుపాతరను తగిలి ఫిలిప్పైనునౌకయొకటి పేలిపోయినది—మెక్సికో—ఇదివిమానములు శీఘ్రముగాపైకి ఎగురుచు జపానీయవిమానమును కూల్చివేసిన ఒకజపానీయ విమానముపై బాంబులువేసి దానిని నాశనముచేసినవి. డిసెంబరు ౧౫వతేదిన హవాయిదీవులలోని కవాయి దీవిపై జపానీయుల జలాంతర్గాముల దెబ్బలనువేసినది గాని నష్టము తక్కువ అమెరికావారు రెండుజపానునౌకలను సముద్రములోముంచివేసినారట. లూజాను పడమటి భాగములో సైగానుకుదక్షిణమున జపానుసేనలను ఫిలిప్పైనుపోలీసులు డిసెంబరు ౧౬వతేదిన వెనుకకుతరిమివేసిరట. ఈలోగా అమెరికావారిదీవులపై జపానువారిఆకస్మికములగు దాడులనుగురించి విచారించుటకై యూజెర్ట్సుగారొక సమితిని నియోగించినారు. పసిఫిక్ సముద్రమందలి అమెరికానౌకల అధిపతిగానున్న కిమ్మెల్ గారినిపుడు తొలగించిమరొకరిని ఏర్పాటుచేసినారు—దీనికేమి కారణమో తెలియుటలేదు. కానిఎట్లయినను ఇపుడు ఉత్తరలూజానులో ఒక్కచోటతప్ప తక్కినఫిలిప్పైనురాష్ట్రములన్నింటిలోనుపరిస్థితులు అమెరికనుఅధికారులకు లొంగివచ్చినవని అమెరికనులనుచున్నారు.

రష్యాలో యుద్ధము

రష్యాలో జర్మనులు యుద్ధముచేయుచు ముందుకునడచుటను ఆపినట్లున్నది—ఇపుడురష్యాసేనలు జర్మనులను వెనుకకుతరిమివేయుచు ఇదివరలో కోల్పోయిన ప్రదేశములను తిరిగిపట్టుకొనుచున్నవి— డిసెంబరు ౧౧వతేదినాటికి మాస్కోకు ఉత్తరమున డ్మిట్రోవుకును సోల్నెకొర్నొగోర్స్కు కును మధ్యనకొన్ని వును. యాఖ్రోమాను పోల్నెకొర్నొగోర్స్కును పట్టుకొని క్లినును పట్టణమును ముట్టడించినవి. పైబుదిశనస్టాలినోగోర్స్కునాట్టిజయాక్కివ లోకోట్నియాపట్టణములను. దక్షిణమున తూలారంగమందు వెనేవ్, స్టాలినోగోర్స్కును, మిఖాయిలావును, యెపిఫాను వశపరచుకొనినవి— డిసెంబరు ౬ వతేదినుండి ౧౦వతేదివరకు ౪౦౦వ నివాసములను రష్యనులు పునరాక్రమించిరి— ౧౪వతేదినాటికిరష్యావారు లివ్ని, యెల్ఫెట్ వులను ఆక్రమించిరి. మాస్కోకు పైబుదిశన ౩౦ గ్రామములనాక్రమించిరి—లెనిన్గ్రాడుకు ఆగ్నేయమున వోల్ఖోవునుండియు, కాలినినుండియు జర్మనులు వెనుకతరుమబడిరి కాచిరా, స్టాలినోగోర్స్కుల మధ్య ప్రదేశమున ఒక జర్మను సేన పూర్తిగా తరిమివేయబడెను. ౧౪వతేదినాటికి తూలాకు ఆగ్నేయదిశయందు ఉస్లోవాయియా, లవోన్ కీవాయాన్యమున వెర్షోవు, తూలాకుపడమటనున్నా రష్యనులపశమైనవి. ౧౫వతేదినాటికి క్లినునగరమైనది.

డోనెట్సుబేసినందు మూలుసినదిగట్టు జర్మనుల ఏర్పరచుకొన్న రక్షణదుర్గముల కెలుపలిఏర్పాటులను రష్యనులు భేదించినారట—

క్రిమియాలో సెబాస్టపుపోలు వద్ద జర్మనుల స్థానాలమీదికి రష్యనులసేనలు నడచుచున్నవి.

కాని ఇంతజరుగుచున్నను, లండనులోవారలు ఇదిజర్మనులమీద పెద్దదండయాత్రఅను అభిప్రాయమును చెప్పలేదు కాని చిన్నవిషయము కాదనుచున్నారు. "ప్రవ్దా" అను రష్యావారిపత్రిక ఇది రష్యావారిప్రయత్నాల ప్రారంభము మాత్రమేననియు వీటినింకను సాగించవలసియున్నదనియు అభిప్రాయమిచ్చుచున్నది.

లిబియాలో యుద్ధము

లిబియానుండిజర్మనులు లేచిపోవుచున్నారనియు, బ్రిటిషువారు లిబియాను ముట్టడివేయుచున్నారనియు, గాజాలను తూర్పువనుచేరిన బ్రిటిషుసేనలు టోబ్రూకుకు పడమటరెండుమైళ్ళదూరాననున్నవనియు డిసెంబరు ౧౬వ తేదినాటివార్తలు, సోలంకుపైబూదిశన శత్రువు యాదుస్థానమునుండి తరిమివేయబడినట్లును ఖైదీలను బ్రిటిషువారుపట్టుకొనినట్లును బ్రిటిషువిమానాలుఆఫ్రికాలోను ఇటలీలోను, మధ్యధరాసముద్రములోను శత్రువులపై దాడులుచేసినట్లును తరువాత ౧౫వ తేదివరకు వచ్చినవార్తలలోనున్నది. మధ్యధరాసముద్రములో బ్రిటిషువిమానాలనుండి పడిన దెబ్బలచే ఒకక్రూయిజరు మునిగిపోయెను. ఇంకొకటి వశపరచుకొనెను—

కాగితమూలో దేశపరిశ్రమల ప్రదర్శనము జరుగుచున్నది—దాని ప్రారంభోత్సవమును నవాబు ఛత్తారీ గారుచేయుచు "ఈరాష్ట్రములో నున్న పరిశ్రమలను పోషించుటకు మ-ఘు-వ-ప్రభుత్వము గారు చాలశ్రద్ధతీసుకొను చున్నారు గాన ప్రజలందరు వాటినిప్రోత్సహించవలెనని చెప్పిరి.

... ...

రాష్ట్రీయఐక్యమహాసభ ఉద్గీరులో ఫర్వర్దిరెండవవారములో జరుగనున్నది—

... ...

హైదరాబాదుస్టేటు గ్రంథాలయపు స్వర్ణోత్సవసభను ౧౬ జమాదుల్ నాడు నవాబు ఛత్తారీగారు జరిపిరి.

... ...

నాల్గవసీమనుండి హైదరాబాదుపురపాలకసంఘసభ్యులుగా మాల్వీసయ్యద మహమదుగారు ఎన్నుకొనబడిరి.

... ...

హైదరాబాదు ఉపాధ్యాయసభ జనవరి ౨, ౩, తేదీలలో హైదరాబాదు సిటీకాలేజిలో జరుగును గౌ-నర్ మహమద్ యూఖాన్ గారు అధ్యక్షులుగానుందురు.

... ...

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభాధ్యక్షులు ౨౧ బహమన్ ౧౩౫౧ బుధవారమునాడు నల్లగొండజిల్లాపర్యటనకై నల్లగొండకు బయలుదేరి వెళ్లుచున్నారు. నల్లగొండనుండి సాయంత్రము బయలుదేరి యుదేశాలుకాలో పర్యటనజరిపి,తిరిగి ౨౩ బహమన్ ౧౩౫౧ శుక్రవారము సాయంత్రమువరకు తిరిగి నల్లగొండకుచేరుకొనగలరు.

... ...

ప్రసిద్ధపండితులయిన అకొండి వ్యాసమూర్తిశాస్త్రిగారి కుమారులు వెంకటశాస్త్రిగారు హైదరాబాదునకు వచ్చియున్నారు— వీరు వీరి తండ్రిగారు రచించిన "ఆంధ్రవ్యాస మహాభారత వచనీకము—ఆదిపార— భారతము— ఆంధ్రీకరణములు అను విషయములను గూర్చి కొద్దిరోజులలో శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయమున హైదరాబాదులో ఉపన్యసింపనున్నారని తెలియుచున్నది.

వైస్రాయిగారి ఉపన్యాసముపై డాక్టరుపట్టాభిగారి వ్యాఖ్య

వైస్రాయిగారి ఉపన్యాసమునుగూర్చి డాక్టరుపట్టాభిగారు అభిప్రాయమిచ్చుచునిట్లు చెప్పిరి "వైస్రాయిగారిమాట ఇంగ్లాండునుండికలకత్తా కుమార్చినట్టి చైనీయప్రార్థన చకమువలెనున్నది. ఒకసంవత్సరము జైళ్లలోఉండివచ్చినందువల్ల ఈ నేరముచేసినవారలు దోషరహితులయియుందురని లిన్లిత్గో గారుతలచుచో, వారినిచాలాపొరపాటెవారిఇకను ఎక్కువకాలముప్రార్థచేసి, వారలకు బుద్ధివచ్చుటకై ఇంకనుఎక్కువ అవకాశమీయవలెను— అట్లుకాకలిన్లిత్గోగారు ఇంగ్లాండులోఉన్న దేవునికిని భారతదేశంలోఉన్న ఆదేవునిబిడ్డలకును మధ్యవర్తిగనుండదలచుచో, వారిప్రాతపాటవదలి, గొంతుమైభవిమార్చవలెను,"

పాకిస్థానప్రతిఘటనకై క్రొత్తయత్నము

డిసెంబరు౧౫వతేదిన ఇండూరులో సావర్కరుగారి అధ్యక్షతన మధ్యభారతదేశ హిందూమహాసభసమావేశమై అఖిలభారతసంస్థానాల హిందూమహాసభనేర్పాటుచేయుటకు నిశ్చయించి, దానివిషయమై నియమావళినిరచించుటకై ఒకఉపసంఘమునునియోగించిరి— హిందువుల క్షేమమునురక్షించుటకై మధ్యహిందూస్థానమందలి హిందూమహాసభలన్నియు, హిందూరాష్ట్రమును ఏర్పాటుచేయవలెనని తీర్మానముచేసిరి— మరియొకతీర్మానమువలన హిందూరాజులు హిందువులఅధికారమునకు నిదర్శనభూతులనియు కాబట్టి హిందువులక్షేమమును రక్షించుటకు, ముఖ్యముగా పాకిస్థానవిధానమును రాకుండ చేయుటకు సమస్తయత్నములను చేయగలరని ఆశించుచున్నారనియూ చెప్పబడినది,

మన తరీ సేద్యము

(వ్యాసకర్త) శ్రీ చెన్నమనేని నర్సింగరావు బి. ఏ. బి. ఏ. జి గారు

హైదరాబాదు రాష్ట్రములో తెలంగాణా ప్రాంతములో వరిపంటముఖ్యమైనది. ఇతర రాష్ట్రములకంటె మోతాదుగా లేవు— కరీంనగరుజిల్లాలో సుల్తానాబాదుతాలూకాలో యొకరంగ ౫ రూపాయలనుండి ౭ వరకు పన్ను ఆజిల్లాలో సిరిసిల్ల తాలూకలో నిదియెకరంగ ౧౪ రూపాయలవరకు పన్ను విధింపబడినదనియు మోతాదు ఉదాహరణలనుబట్టి సర్కారికాలువలు రైతులకు ఉపకారముగానున్నవి. ఉదాహరణార్థముగా ఒకయెకరమున పంటలు కావలసిన పెట్టుబడి వివరములు విచారించి పొలమునంతయు వ్యవసాయము చేయుటకు రెండువిత్తనములు ఒక ఎద్దులజత పట్టును— మొదటనుండి పొలమునందు పంట కోతవరకు కాలమునకు— తర్వాత గడచిన ఆకు నీతిపద్ధతిగును—

ప్రతినాగటిదుక్కినకు దినమునకు ౦—౨—౬

కూలి ౦—౨—౬

ప్రతినాగ టేజెల ఎద్దులకు ౦—౨—౬

ప్రతినాగ కూలి దినమునకు ౦—౫—౮

మొనిమిది నాగండ్లకు ప్రతిదినము ౨—౧౦—౬

రెండుకోతలకు మొత్తంకూలి ౯౦—౦—౦

వ్యయము

పొలముపోతమునిమిత్తము ౯౦—౦—౦

గొర్రెమందలుపర్రించి ౨౮—౦—౦

విత్తనము ఎనిమిదితూములు ౫౦—౦—౦

రెండుకలుపులుతీయుటం ౫౦—౦—౦

కోతమనిషికూలి, నీళ్ళుపెట్టుట

మొదలగుపనులకు ౩౦—౦—౦

వ్యవసాయపనిముట్లఅద్దెమిశ్రమములు

(వడ్లుతూరకొట్టుడు మొదలగునవి) ౧౫—౦—౦

ఆదాయము ౨౫౦—౦—౦

మామూలుగా మొదలగుబల్లకాదార్లపెట్టుబడిపోగా యొకరమునకు పండినపంట ౮౪ (నాలుగుపుట్ల పదితూములు)

వడ్లధరపుట్టికొకటికి ౧౦౦—౦—౦చొప్పున వడ్లవల్ల మొత్తముఆదాయము ౮౫౦—౦—౦

పొలముసేద్యమునిమిత్తము మొత్తము

వ్యయము ౨౫౦—౦—౦

మిగిలినది ౬౦౦—౦—౧

౧—ప్రభుత్వమువారిపన్నులు ౯౫—౧౦—౦

మాలుగారి ౯—౦—౦

(ప్రతియెకరంగ ౧౦—౦—౦చొప్పున)

లోకలుఫండు ౫—౧౦—౦

౯౫—౧౦—౦

సర్కారిపన్నులుపోగా రైతుకుమిగిలినది ౧౦౮—౬—౦

(౨) సర్కారిపన్నులు యెకరం ౧౩—౦—౦ వున్నచోట యొకరమునకుపొలమునకు సర్కారిపన్నులుకోకల్ ఫండుకలుపుకొని ౧౧౮—౧౬—౦

రైతుకుమిగిలినది ౨౫—౮—౦

(౩) సర్కారిపన్నులు ప్రతియెకరం ౧౩ రూ ౨౦—౦—౦ పున్నచోటలలో మొత్తంపొలమునకుపన్నులు లోకల్ ఫండుకలుపుకొని

౧౫౧—౪—౦

రైతుకుమిగిలినది ౯—౧౨—౦

సర్కారి పన్నులు యెకరము కొక్కొంటికి ౯—౦—౦వున్నచోట మొత్తముపొలము పన్నులు లోకల్ ఫండుకలుపుకొని ౧౬—౫—౦ పన్నులు పోగా రైతుకుమిగిలినది ౧—౨—౦ పదిసంవత్సరములనుంచి పోయిన సంవత్సరాల వడ్లయొక్క ధరపుట్టికి మొదటిసంవత్సరములో కొన్ని సంవత్సరములలో (౧౨౮—౫ ధరలలో ౫౦—౦—౦మట్టుకుగనుక ఈ పదిసంవత్సరముల కాలములో సగటుధరవిచారించినచో పుట్టికొకటికి (౨౦×౯౦/ఓ సేర్లు) రూ౧౦—౦—౦ కొంచెమెక్కువగానుండును ఇప్పుడుయీధరను దృష్టియందుంచుకొని ఆదాయవ్యయములు విచారించుదము

ఒక్కపుట్ల మొత్తముకొకటికి రూ౧౦ చొప్పున రు౮౦—౦—౦

మొత్తమువ్యవసాయవ్యయము రు౨౫౦—౦—౦

(ఇందులో మాత్రము యీమొత్తముపోగా మిగులును, యెద్దుల తేమను పన్ను కొక్క కలుపుకొని)

మిగిలినది రు౧౦౦—౦—౦

(౧) సర్కారిపన్నులు ప్రతియెకరము కొక్కొంటికి రు౧౦—౦—౦వున్న చోట లోకల్ ఫండ్ కలుపుకొని ౯౫—౧౦—౦

పన్నులుపోగ రైతుకుమిగిలిన దళ ౪—౦ దబ్బు

(౨)సర్కారిపన్నులు యెకరం కొకటింటికి రు౧౨—౦—౦ వున్నచోట లోకల్ ఫండు కలుపుకొని

రు౧౧౪—౧౨—౦

నష్టము రు౮—౧౨—౦

ఇక యెకరముకొక్కంటికి రు౧౨—౦—౦ రూపాయలకంటె యెక్కువపన్నుచోట రైతుకుయింకను యెక్కువనష్టమాకలుగును విచారింపనవసరము

సర్కారిపన్నులు యెకరముకొక్కంటికి రు ౯—౦—౦యున్నచోట పొలమునకు మొత్తముపన్నులు లోకలుఫండు కలుపుకొని రు౮౬—౯—౦

రైతుకుపన్నులుపోగా మిగిలినది రు 33—౯—౦

పైవివరములను విచారించినచో యెకరంకొకటికి అత్యధికముగుపన్నులు రు౯—౦—౦కంటె మించగూడదని తేటపడగలదు. మనరాష్ట్రము లో సగటువరిపంటవిచారించినచో యెకరంకొకటికి ౦౪౦ (పదితూములుయగుటచే ౩౨౦ సేర్లు) కంటెయెక్కువలేదు. మనము రైతు తనస్వంతము నుంచిపెట్టుబడి, యిచ్చుకూలీల లెక్కపెట్టినను— అర్థశాస్త్రసూత్రముల ప్రకారము భూమి అద్దె, తనకోభూమిమొదలగునవి విచారించినచో రైతుకు యింకాయెక్కువనష్టము కలుగును

ఇక్కడ ఒక ప్రశ్న అడుగవచ్చును— రైతుకు లాభములేకపోతే సేద్యమునెందుకు చేస్తాడు—మన దరిద్రభారతదేశము, కోటలాధారముగు వృత్తులు రైతులకు అందుబాటులో లేక కేవలముదరపోషణార్థమే యీవృత్తి అవలంబన తప్పనిసరి అయినది.

పన్నుల తగ్గింపుపద్ధతి

బావులక్రింది తరీసేద్యములో నీళ్లు మోట ద్వార మీదికిలాగవలెనుగనుక బావినిపూడ్చుకు పోకుండ ప్రతిసంవత్సరము పూడికతీయుట అవసరమున్నప్పుడు అడుగుపూడ త్రవ్వుటయువుండును. ఈకారణాలవలన యీతరీసేద్యము ఇతరపద్ధతులకంటె యెక్కువ కష్టతరమైనది

కాల్వపారకములో మోట పారకముకంటె కష్టము యెక్కువ చెరువుపారకంలో రైతులకు యేలాటి శ్రమలేక నీళ్లుపొలములోనికివచ్చి పడును ఇట్టిసేద్యవిషయమై ప్రభుత్వమువారికి పన్నులచెల్లించవలసి యుండెను. కాలువపారకములో నదులలో నీళ్లున్నప్పుడు, కర్షాలుఅధికముగ కురిసినప్పుడును నీళ్లున్నయెడల రైతుకు యేలాటికష్టమును లేదు, మేళ్లుకల్గును. నీళ్లుపొలములలోనికి నీరువచ్చినప్పుడు, యీసంవత్సరముకంటె కట్టుబడి ఆధారపడవలసివచ్చినది, నీళ్లుయీలాగు పరిస్థితియుండును— ప్రభుత్వమువారు ఈవిషయమును కొంతవరకుగుర్తించి నీటిసదుపాయములో రైతులకష్టముకురిపించినచో నీటి సాధారణ స్థానమునలో లేక అత్యధికపన్ను లో తీసుకొనుచున్నది

ఈమాదిరిపద్ధతులలో, చెరువుపంటలవిషయంలో ప్రభుత్వముద్వారా నిర్మాణము చేయబడుచుండెను మరియు తడి పంటలపై పన్ను వ్యయమునకు కాలువపారకములో సర్కారువారు కొన్నాళ్లు తొందించినట్లయితే వారిదబ్బువ్యయములలకు కొన్నిపొట్ట్లరైతు లపాంతముగ కాల్వలుతీసుకొందురు బావులవిషయంలో ప్రభుత్వమునకు యేలాటివ్యయముగాదు. ప్రభుత్వమునకు వ్యయమగు దబ్బుదృష్టితోను యీమామూలుపద్ధతులలో చాలభేదమున్నను పన్నుల మొత్తము చాలభేదములేదు నాగ్రామములో చెరువుపారకము థా రా లు ౧౦—౧౨ రూపాయలుంటేకొన్ని బావిపారకములకుధారాలు యెకరముకొక్కంటికి ౯—౦—౦ మట్టుకున్నవి దయామయులగు ప్రభువుగారు రైతులకష్టము విచారించి తరీపన్నులలో తగుమాత్రమైన తగ్గింపుచేయుదురుగాక

గిర్దావరులపని

తెలంగాణ చెరువుపారకముక్రింది అచ్చుకట్టుబడియము తైబందిచేయబడును— చెరువులలోనున్న నీళ్లకల యెంతపొలము సేద్యమునకు సరిపోవునో అంచనా వేయబడును— వరిపైరులు వినాకలిక్కువట్టువుగా పంటలుచాలాముట్టుకు తగును వానకాలము పుష్కలమైనచో తరువాత వరి అలికితే మంచిగాఫలించదు— తెలంగాణలో మూలకాస్త్రతర్వాత అలికితే పూతసమయములో గాడ్పులు యెక్కువగా వచ్చుటవలన పంట చాలతక్కువగును ప్రస్తుతపద్ధతిప్రకారము తైబందిపని గిర్దావరులే బహుమతులతో చేయుదురు నుసనేసంగిబాంము తెలంగాణలో ప్రారంభించినచో అనుకూలసమయము బహుమతులో సకలప్రజలకు గిర్దావరుగారు వానసములలో అన్నిగ్రామాలలో చేయుట దుర్లభము కారణముచేత తైబందిపని అన్నిగ్రామాలలో ఆ గిర్దావరుగారు పూర్తిచేయుట కష్టము ... గిర్దావరులు తప్పనిసరియైయుండవలెను

పన్నుల విభాగము

పెద్దపెద్దప్రాజెక్టులక్రింద భూమిపన్ను, సీలు ప్పు నేరుచేయవలెను కాని చిన్నచిన్న చెరువులక్రింద, కుంటలక్రిందపన్ను పొలములయ్యపటికి పంటచేయుటకుచాలినన్ని ఉండుటవలన తీనిలోమన అవుసరమైననా ప్రభుత్వమువారు అంకెవములపరికర్శనకుపన్ను తగ్గించునట్టుగానే ఆధారపడివున్నది... సూపరులు అచ్చుకట్టులో ప్రవాహనియమ చెరువులలో నీళ్లున్నయెడల పొలములన్నియు పండించుటకుపాటుబడుదురు చెరువు నీళ్లు ... చెరువులక్రింద— ప్రాజెక్టుక్రింద అచ్చుకట్టుచాలపెద్దదగుటవలన ... తైబందిపని కాలములు ... రైతులు ... కాలువలనీళ్లు సంపూర్ణముగా ... చేయునట్లు చేయవలెను

బావులక్రిందివరిసేద్యము

బావులక్రిందభూములలో వరిసేద్యముచేయవలెననగా ... ఒకరోజుయెకరము ... ఒకరూపాయిప్రకారము ... సాధారణముగా ... చెరువుపారకముకంటె బావిపారకము కష్టము ... ఈ రాష్ట్రములో చెరువుపారకపుభూమికిపన్నుగటవలెను తక్కువయెకరముకొక్కొంటికి రు౧౦ పన్నుపొలతూములుయూ ౯ చెల్లించుచున్నందున ... ఇచ్చినట్లు అనివార్యమైయుండుటచే ... బావులక్రిందనుగటుపంటవిచారించినచో యెకరము కొక్కంటికి ౦౪౦ (పదిసేనుతూములు)కంటె

౭ వ పేజి చూడుము

భువనగిరి

(స్వ వి. [illegible])

ఇక్కడి [illegible] జిల్లావల్‌గొండ అక్బర్ [illegible] [illegible] అదివారము [illegible]

[illegible]

కాకినాడ [illegible] నుండి [illegible] (సేనా [illegible]) [illegible] హైదరాబాద (దంబస) [illegible] మరణించెను. [illegible]

[illegible]

స్థానిక పార్శీ [illegible] కొండ [illegible] హైదరాబాదు [illegible]

[illegible]

స్థానిక పోలీసు సర్కిలు ఇనిస్పెక్టరగు [illegible] నారాయణపేట (హైదరాబాదనగరముజిల్లా) [illegible] పనిచేయుచున్నట్లు తెలియుచున్నది. స్థానిక పోలీసు [illegible] తెలియుచున్నది.

మెదకుజిల్లా టోర్నమెంటు

(స్వ-వి) [illegible]

మెదకుజిల్లా టోర్నమెంటు మరియు [illegible] [illegible]

[illegible] టోర్నమెంటు ప్రారంభింపబడి [illegible] పేట-సంగారెడ్డి విద్యార్థుల మధ్య [illegible] ఫుట్‌బాల్ జోగిపేట, సదాశివపేట విద్యార్థుల మధ్య జరిగెను. జోగిపేటవారు గెలిచిరి. [illegible] పేటవిద్యార్థులతో వాలీబాల్ ఆటజరిగెను, సంగారెడ్డివారు గెలిచిరి.

ప్రతిసంవత్సరము ఈటోర్నమెంటు సంగారెడ్డిలో జరుగుచుండెను. [illegible]

ఆర్యనాయకునిఆగమనము

(ఓ-వి)

నారాయణపేట [illegible]

సార్వదేశిక ఆర్యప్రతినిధి సభోపాధ్యక్షులగు [illegible] స్వామి [illegible] వారు [illegible] తేదినాడు హైదరాబాదునుండి నారాయణపేటకువచ్చిరి. [illegible]

[illegible]

మద్యనిషేధ ప్రచార సంఘ స్థాపన

(ఓ-వి)

కమలాపురం తా। [illegible]

[illegible] కమలాపురంలో మద్యపాననిషేధక సంఘము స్థాపించి, [illegible] కార్యకర్తలనుగ ఎన్నుకొనిరి.

అధ్యక్షుడు— శ్రీ పి. [illegible] మాస్టరు గారు,

ఉపాధ్యక్షుడు— శ్రీ [illegible] గారు,

కార్యదర్శి— „ [illegible] గారు,

స కార్యదర్శి— „ [illegible] „

కోశాధ్యక్షుడు— „ [illegible] గారు,

[illegible] ప్రచారము [illegible]

ఓరుగల్లుజిల్లా ఆంధ్రజనసంఘముకు విజ్ఞప్తి

శ్రీయుత [illegible] విరమించు [illegible] శ్రీ [illegible] విరమించుకొనుటకు [illegible]

[illegible]

ఇంతవరకు జిల్లాఅధ్యక్షునిఎన్నిక జరుగలేదు. [illegible]

[illegible]

ఇట్లు
[illegible]
[illegible]

గోలకొండపత్రిక

వృషనామ సం॥ర పుష్య శు॥ ౪
సోమవారము

కొత్వాలీ నివేదిక

హైద్రాబాదు నగర పోలీసు (కొత్వాలీ) నివేదిక. ౧౩౪౯ ఫసలీ సంవత్సరముది కృతజ్ఞతతో స్వీకరించినాము. ఈనివేదికవల్ల అనేక విషయములు విశదమగును నగర కొత్వాలుగారగు నవాబురహమతుయారుజంగు బహద్దరుగారి కొత్వాలీపదవిలో కొన్ని సంస్కరణములు చేయబడినవి. ఇతర నగరములలో పోలీసుకమీషనర్లుకలరు. అచ్చటను ఎన్ని యోసంస్కరణములుజరుగుచుండును. పెద్దపెద్ద నగరాలలో శాంతిస్థాపన, రోడ్లపై విపత్తులులేకుండ కాపాడుట, నేరములుతగ్గునట్లుగాను దుర్మార్గులకు అవకాశాలుకలుగకుండునట్లుగాను విచారించుకొను గొప్పభారము కమీషనర్లపైననే యుండును. ఈదృష్టితో చూచిన మనకమీషనర్ (కొత్వాలు) గారు ఇతరనగరాల కమీషనర్లకన్న నేమాత్రమును తీసిపోరనియు వారిపోలీసు ఏర్పాట్లుచాలా తృప్తికరముగా ఉండినవనియు ఈనివేదికవలన తెలియవచ్చుచున్నది.

నగరపోలీసుశాఖవారికిని ప్రజలకును కల సంబంధములు అభిలషణీయముగా మంచిగానుండినవి. సాధారణముగా పోలీసు అంటేనే ప్రజలకు ద్వేషి. అను భావన ప్రజలలో ఉండునని ఈనివేదికలో నే వ్రాసినారు. దానినిగమనించి యే మన నగరపోలీసుశాఖలోని ఉద్యోగులను జవానులు అందరును ప్రజలను సుహృదతతో చూచుటకై కాగాబోధింపబడి యున్నారనియు అందుచేతనే ప్రజలును పోలీసువారిని మంచిచూపుతో చూచుచున్నారనియు తెలిపినారు పోలీసుఉద్యోగము దర్పస్థాపనకై ఏర్పడినట్టిది కాదనియున్పష్టము చేసినామని తెలిపినారు ఇదియుచాలా అవసరమే. పోలీసు ఉద్యోగమింతో అంతో దొరికితే దానిద్వారా ప్రజలను [illegible]పెట్టుట, లేక భయంకరముగా వర్తించుట, లేక ద్రవ్యార్జనమునకు ఉపాయములు వెదకుట ఇద్దంతయు పూర్వకాలపు ముచ్చట ఈకాలములో పోలీసు ఉద్యోగమన్న కత్తిత్రోసాముకాదు అదికత్తిమీదిసాము. నిజముగాతనవిధిని గమనించి నెరవేర్పదలచిన ఉద్యోగి తాను ప్రజలకు రక్షకుడననియేకాక తాను సేవకుడననియు తెలుసుకొని పని చేయవలసి యుండును

౧౩౪౯ ఫసలీలో హైద్రాబాదు నగర చరిత్రకళంకితమై యుండెను ఆ సంవత్సరములో హిందూముసల్మానుల కలహాలు లాటీయుద్ధాలు కొన్ని ఖూనీలు జరిగెను. మరియు సత్యాగ్రహము [illegible] మొట్టమొదటిసారి హైద్రాబాదు రాజ్యక్షేత్రములో మొలకెత్తెను ఇదియు చాలా విచారకరమగు నంశము ౧౩౪౯ ఫసలీలో అకష్టకాలమంతరించి నగరము సుఖముగా ఉండినదని తెలిపినారు. ఇది అసామాన్యవిషయము. నగరములోనే మిరాష్ట్రములోని గ్రామాలలోనేమి జిల్లాతాలూకా ప్రధానస్థలములలో నేమి మతకలహములు లేకుండా ఇతర అల్లకల్లోలము లేకుండా మంచి వాతావరణమును కలిగించుట ప్రజలయొక్కయు ప్రభుత్వముయొక్కయు సమిష్టివిధియైయున్నది

ఇంతవరకు హైద్రాబాదు నగరములోని జనులచావు బతుకుల పట్టికలను పోలీసుశాఖవారే సిద్ధముచేయుచుండిరి- ఆదిపురపాలక సంఘము వారి వని ఈ నివేదికా కాలములో హైద్రాబాదు నగరములో ౩౪౬౭ మంది పుట్టిరనియు ౩౭౭౫ మందిగిట్టిరనియు తెలిపినారు. ఇంతకుపూర్వము పదిసంవత్సరాలపట్టికలన చూచినచో ఇంకేమేమి చిత్రములుండునో-ఇదేవిధముగా ఉండినచో హైద్రాబాదు నగరములో ఈ ౧౯౪౧ వ జనాభాలో జనులసంఖ్యఎట్లు పెరిగెనో జనపరిగణన శాఖవారేమేమి శాస్త్రోక్త సమాధానమిత్తురో చెప్పజాలము

ప్రభుత్వమునకు విరుద్ధముగా జరుగు నేరములలో ఈనివేదికాకాలములో తగ్గుదలకలిగినదని చూపించినారు- మరియు ఇతరములగునేరములలో ముఖ్యముగా దొంగతనములలో అపహరింపబడిన ద్రవ్యములో నూటికి ౫౪ పాళ్లులభ్యమయినది తెలిపినారు. హత్యచేయుట, గాయపరచుట మున్నగునేరాలుచాలాతగ్గినవని తెలిపినారు ఇవన్నియు పోలీసు శాఖ వారి దక్షతకు నిదర్శనము- చిల్లర నేరములు అనగా వీధులలోని ప్రయాణ నియములకు విరుద్ధమగుచర్యలు, త్రాగుబోతుతనము మున్నగునేరము ౧౩౪౮ ఫసలీలో ౧౨౨౫౫ ఉండగా ౧౩౪౯ ఫసలీలో ౭౭౫౭ అయినవి. అనగా ౪౫౦౪ కేసులెక్కువైనవి. దానినిబట్టి మననగరములో సభ్యతనుగురించి ఎక్కువప్రచారము చేయవలసిన అవసరమున్నదని స్పష్టమగుచున్నది ఈకాలములో నగరాలలో ఇట్టిసభ్యత చాలా అవసరము, వీధులలో అసభ్యముగా వర్తించుట అసహ్యాసుగుపనులను వీధులలోనే నిర్వర్తించుట, త్రాగి కూతలువేయుట, గంతులువేయుట, లేక పనిలేక పోకిరులై చతుష్పథములందుకూర్చుని దారిపోవువారిలోని అమాయికులను వేధించుట, జట్కావారైనచో పల్లెటూరివారిని కాని సాధుస్వభావముకలవారినికాని బెదిరించి అన్యాయముగా వారివద్ద ఎక్కువపైకమునులాగుకొనుట ఇట్టివినగరాలలో జరుగుచుండును ఈసమస్యావిషయమై పోలీసువారును, పురపాలక సంఘమువారును, మద్యనిరోధక సంఘమువారును, ఉస్మానియా విద్యాపీఠమువారును సమిష్టిశ్రద్ధవహించి సాధారణజనులలోసభ్యత బాగుగా వ్యాపించుటకు పాటుపడవలెను

వీధులలో అపాయములు నివేదికా కాలములో చాలాతక్కువగా కనబడుచున్నవి- ఈనివేదికలో ఇతరనగరాలలోని అనగా బొంబాయి, మద్రాసు కలకత్తా,కరాచీ, ఢిల్లీవంటినగరాలలోని జనసంఖ్యనుబట్టి ఎన్ని అపాయములు మోటారుబగ్గీ మున్నగువానివల్ల జరుగుచుండునో తెలిపినచో మననగరములో జరుగువాటి తారతమ్యము తెలియరాగలదు. ఇతరనగరాల రోడ్లపై అపాయములుచాలజరుగునని వినియున్నాము.మననగరములో మోటారు, బగ్గీ,టాంగా, సైకిలు మున్నగు వాహనాలద్వారా నివేదికాకాలములోనలుగురు మరణించిరనియు ౩౦౭ గాయపడిరనియు తెలిపినారు పూర్వనివేదికలోని పరిస్థితులకన్న ఇదిచాలామేలుగా ఉన్నది. మననగరములో ఉండునన్ని సైకిళ్లు మరేఇండియా నగరాలలోను లేనట్లున్నది, అట్లుండినను అపాయములు ఇంతకొద్దిగా ఉండుటచేత మనపోలీసువారిజాగరూకత చాలా ప్రశంసనీయముగా ఉన్నట్లు స్పష్టమగుచున్నది- దీనికై పోలీసుశాఖవారికి మా ధన్యవాదములు.

నవాబు రహమతుయార్జంగుగారు పోలీసుశాఖలో కొన్ని ముఖ్యమగుసంస్కరణములనుచేసినారు ఆ వివరములిదివరకే తెలిపియున్నాము. వాటినిగమనించినచో కొత్వాలుగారిశ్రద్ధ బాగావ్యక్తమగుచున్నది.

మొత్తముపై ఈనివేదిక చాలాతృప్తికరముగా ఉన్నందులకు మేముమరొకమారు కొత్వాలుగారికి ధన్యవాదములిచ్చుచున్నాము

స్థానిక వార్తలు

సికింద్రాబాదులోని క్రైస్తవ సంఘమువారు ఫతెపుల్లాగారి అధ్యక్షతక్రింద సభచేసి ౧౯౪౨ జనవరి ౧౩౪౯ ఫసలీలో నగా తమకు కొన్ని ఎక్కువ సౌకర్యాలు చేకూర్చవలెనని తీర్మానము హైద్రాబాదు మహారాజ్యంవారి కర్పించుకొన్నారు అందు ముఖ్యమైనది వారు తమకూలీలలో నూటికి ౨౫ పాళ్లు ఎక్కువచేయవలసినదని కోరినారు

హైద్రాబాదు హిందూ ప్రజామండలివారు హైస్కూలుఅద్దరుగారికి హైద్రాబాదు హిందువులకు విద్యావిధానములో ఉండు ఇబ్బందులగురించి తెలుపుకొని యున్నారనియు అందుపై గొబ్బిరిగారు (హైస్కూలుమంత్రిసభలోని కార్యనిర్వాహకసభ్యులు) మండలివారి విజ్ఞప్తిని సర్ హైద్రిశేల్ గారికిపంపి దాని విషయములో అవసరమగువిచారణ చేయవలసినదని కోరినారనియు యున్నది వార్త తెలుపుచున్నది

...

మసీదులలోను ఈదుగాహాలులలోను దూరశ్రవణయంత్రమును ఖుత్బాలుచదువునప్పుడు ఏర్పాటుచేయుటకై మ-మ-వ నిజాంగారు సెలవిచ్చినారు ఇట్టియేర్పాటుచేయుటలో ఏమియు షరాయివిరుద్ధముకాదని మౌల్వీలు నిర్ణయించినారు

..

జయసూర్యానాయుడుగారి భార్య లక్ష్మీను శ్రీఆయినను ఆమెకు వరహాలు క్రియాకర్మలను అర్యసమాజమువారు వైదికపద్ధతిపై కావించిరి

...

హైద్రాబాదుస్టేటు కాంగ్రెసునాయకులైన స్వామీ రామానందతీర్థగారు విడుదలఅయిన తర్వాత ఈక్రిందివిధముగ తమ అభిప్రాయమును పత్రికలలో ప్రకటించినారు,

"రాజకీయనిర్బంధితులను వదలుటచేతమాకే దేమిన్నీ లేదు ఇంతవరకు హైద్రాబాదుస్టేటు కాంగ్రెసుపై అంతమప్రభుత్వమువారు తొలగించకుండుట ఆశ్చర్యకరముగా ఉన్నది అఖిలభారత ప్రభువుల ధర్మశాస్త్రము దశాబ్దాల ప్రభుత్వమును సంపాదించుట కేటు కాంగ్రెసు [illegible] దీని నిర్బంధము లేకుండా పనిచేయుటకు సెలవియ్యవలెను ఈనిర్బంధమును తొలగించుటకై ఇంకనుఎక్కువగా పనులు చేయవలసియున్నది అదితప్పకుండా జేయుచున్నను ప్రభుత్వమువారు నిర్బంధితులనందరిని విడుదలచేయుటయు ఆశ్చర్యకరమే. ముమ్మును ఏవిధమైనను వదిలినారు జైలులో మాయెడ మొత్తముపై మంచిగావర్తించినారు"

భాగల్పూరులో హిందూ మహాసభ

సభాశాల పోలీసు వశమగుట

పాట్నా డిసెంబరు ౧౫

భాగల్పూరులో ఆనపతిపార్కులో అఖిలభారతహిందూమహాసభ వార్షికసమావేశమును జరుపుటకు నిశ్చయించినస్వాగతసంఘమువారుటికసభాశాలనునిర్మించుచున్నారు-పోలీసువారియా సభాశాలను యూరోపియనులవశపరచుకున్నారు-ఈ స్థలమునుచుట్టు పోలీసువారుకావలికాయుచున్నారు- ప్రజలెవరిని ఈఉద్యోగములోనికి రానిచ్చుటలేదు-౧౯౪౧ డిసెంబరు ౨౦తేదీ మొదలు ౧౯౪౨ జనవరి ౨౦ నాలుగవతేదీవరకు ఈ ఉద్యానములో హిందూమహాసభను జరుపరాదని బీహారుప్రభుత్వమువారు కొన్నిదినముల క్రితమే ప్రకటించిరిగాని భారతహిందూమహాసభవారు యీఉద్యానములోనే సభజరుపవలెనని నిశ్చయించినందున స్వాగతసంఘమువారు ప్రభుత్వమువారిఉత్తరువునులెక్కచేయకుండా యీపార్కులో సభాశాలను నిర్మించుచున్నారు- అందువల్ల జిల్లాఅధికారి ఉత్తరువు ప్రకారము పోలీసువారీరోజు యీఉద్యానమునుసభాశాలను వశపరచుకొనిరి-

అందువల్లయీరోజు భాగల్పూరులో హర్తాలుజరిగినది-, ఈరోజుపొద్దునపోలీసువారుపాట్నాలో రాష్ట్రీయహిందూమహాసభ కార్యాలయమును సోదాచేసికొన్ని కాగితములను తీసుకొనిపోయిరి- ఈరోజుపోలీసువారుజవహరిపార్కులో నిర్మించబడుచున్న పెండాలును పీకివేసిరి- పాటిక హిందూమహాసభడిక్టేటరు రాఘునాథరాయిగారు భాగల్పూరుకువచ్చుచుండగా యీరోజు గంగానదికి సమీపమునవారిని అరెస్టుచేసిరి-

భాగల్పూరుమండలి హిందూమహాసభాధ్యక్షుడు రాయిసాహెబు సురేంద్రనాథభాదు స్వాగతసంఘములో కొందరు సభ్యులుగానుండిరి కార్యదర్శి రామప్రసాదు గౌరీశంకరప్రసాదుగార్లయింట్లను స్వాగతసంఘకార్యాలయమును పోలీసువారు నిన్న సాయంకాలము సోదాచేసి చాలాకాగితాలు స్వాధీనముచేసుకొనిపోయిరి-

ఇంతవరకిక్రింది రాజకీయనిర్బంధితులు విడుదలచేయబడినారు-స్వామీరామానందతీర్థనిజామాబాదు జైలునుండి ౨ ప్రాణేశాచారిమహబూబునగర జైలునుండి ౩ అచ్యుతరావు దేశపాండ్య ఆదిలాబాదుజైలునుండి ౪ హీరాలాల్ కోటేచా హైద్రాబాదుజైలునుండి ౫ కాశీలాల్ మాలి హైద్రాబాదుజైలునుండి ౬ దేవరాంమాంజీ హైద్రాబాదుజైలునుండి ౭ శ్రీనివాసరావు హావాల్దారు గుల్బర్గాజైలునుండి విడుదలచేసినారు

..

ఆంధ్రదేశగ్రంథాలయసంఘ ప్రధానకార్యదర్శియగు శ్రీ పాతూరి నాగభూషణముగారు, హైద్రాబాదునగరములో ౨౧, ౨౨ డిసెంబరు తారీఖులలో జరుగనున్న ఓరియంటల్ కాన్ఫరెన్సుకు ప్రతినిధిగా హైద్రాబాదు నగరమునకు రానున్నారు

పాట్నాలో జరుగనున్న రాష్ట్రీయహిందూమహాసభసమావేశాలు నిన్న సాయంకాలంతో ముగిసెను- డిక్టేటరుకు బదులుగా ౧౧మందిసభ్యులు గలకార్యసంఘము యేర్పరగబడెను-

భాగల్పూరుకుప్రభుత్వమువారు పోలీసులను ఇంకనుఅధికముగాపంపించ వచ్చునని తెలియుచున్నది- కాంట్రెక్టుపరిస్థితిలో ఎట్లుమహాసభకార్యక్రమమును నడుపవలెనో సావర్కరుగారు అహ్వానసంఘమువారికి తెలియజేసినారు- సావర్కరుగారిని పోలీసుఅరెస్టుచేసినచో మహాసభకు అధ్యక్షులుగానుండవలసినవారిని సావర్కరుగారు నిర్ణయించినారు- ఈనిర్ణీతులైనవారు కూడ అరెస్టుఅగుచో కార్యస్థానములోమరొకరు అధ్యక్షులుగా మరెందరివారినిచేతనే నిర్ణయించబడుదురు- ఈవిధముగామహాసభజరుగువరకువరకు ఏర్పాటు అగుచుండును-

నోటీసు

సమస్త ప్రజలకు ఇదుమూలముగా తెలియచేయుట ఏమనగా గవర్న మెంటువారు సైనికుల డ్రైవరులకిచ్చుటకొరకు బస్సులు, లారీలు మోటారుబండ్లనుకొనుట చాలించబడినది-

ఎవరుగాని తమబండ్లను రోడ్‌ట్రాన్స్‌పోర్టు సూపరింటెండెంటు, సికింద్రాబాదుగారి వద్దకు తమబండ్లను అమ్మకముచేయు అభిప్రాయముతో పైసూపరింటెండెంటుగారి లిఖితపూర్వక ఉత్తరవును ముందుగాపొందిననేగాని తీసుకొనిరాకూడదు.

లిఖితఉత్తరవులేనిదే రోడుట్రాన్సుపోర్టు సూపరింటెండెంటుగారి వద్దకు తీసుకొనిరాబడిన బండ్లకుఅగు మైలేజిఖర్చులు యికముందు యివ్వబడదు

(Sd) బ్రూస్ డన్‌లప్.

రోడ్‌ట్రాన్సుపోర్టు సూపరింటెండెంటు.

ఘ. మ. వ. నిజాంస్టేటు రైల్వే.

భారత సైనికుల ధైర్యసాహసములు

ఇండియా మంత్రి ప్రశంస

లండను, డిసెంబరు౧౨.

ఇండియామంత్రియగు అమెరీగారు భారతసైనికాధికారు లొసంగిన విందులో నిట్లుపన్యసించిరి.

"ఈయుద్ధమున భారతదేశస్థితికిని గతయుద్ధములోస్థితికిని భేదముకలదు–ఇప్పుడు భారతదేశము తనభద్రతకై పోరాడుచున్నది– రెండువైపుల నుండియిప్పుడు భారతదేశమునకు ఉపద్రవమేర్పడినది. సింగపూరు జపానువారి హస్తగతమగుచో భారతమహాసముద్రము చుట్టునున్న దేశములకు జపానువలన భయమేర్పడును– సింగపూరు మన వశమైయున్నంతకాలము భారతమహాసముద్రములోని దేశములకు అంతప్రమాదములేదు– ఒకవేళ జపాను ముందుకువచ్చినను జపాను సంధికైనను వప్పుడేఆక్రమణ అంతమొందును– తూర్పునుండి భారతదేశమునకు ఇప్పుడు ఉపద్రవమేర్పడియుండుటచేతను, భారతమహాసముద్రముద్వారా వచ్చు నష్టములను శత్రువులుఅడ్డముగొట్టు అవకాశమేర్పడియుండుటచేతను, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా దేశములలో యుద్ధపరిశ్రమలనువృద్ధిచేసినట్లు భారతపరిశ్రమలనుగూడ వృద్ధి చేయవలసిన అవసరమేర్పడినది.

శత్రువులనుండి భారతదేశమునురక్షించి, బ్రిటిషుసామ్రాజ్యములోను ప్రపంచ దేశములలోను భారతదేశమునకు గౌరవప్రదమగుస్థానమును చేకూర్చుటకు భారతదేశసైనికులును, భారతదేశమందలి నిపుణులగు పనివారును తోడ్పడుచున్నారు.

భారత సైనికుల ధైర్యసాహసములు

భారతసైనికులను ప్రశంసించుచు ఎమెరీగారిట్లుచెప్పిరి:–

భారతదేశసైనికులను ప్రశంసించుచు ఎమెరీగారిట్లుచెప్పిరి:–

భారతదేశసైనికుల ధైర్యసాహసములను గూర్చి చాలమంది నాకు తెలిపిరి– ఉన్నతసైనికాధికారులుగూడ భారతసైనికులను అత్యంతముప్రశంసించిరి–యుద్ధములో వారి ధైర్యము అసమానము– అంతేగాదు, తర్ఫీదుచేసినచో భారతయువకులు మంచిసేనానాయకులగుదురని మనముతలచియుంటిమి–ఈయూహలునిజమైనవి– భారతయువకులు మంచినాయకులుగాను, ఉపజ్ఞగలవారుగాను న్నారని విదితమైనది–ఇకఎంతగొప్ప బాధ్యతలనైనను వీరు నిర్వహింపగలరనుటకు కలుగుచున్నది."

జపాను, రుమేనియా, ఫిన్లాండులపై ఆస్ట్రేలియా యుద్ధప్రకటన

జపాను,ఫిన్లాండు, హంగరీ, రుమేనియాలపై ఆస్ట్రేలియాప్రభుత్వము యుద్ధము ప్రకటించినసర్కారు ఆస్ట్రేలియా పార్లమెంటు ప్రతినిధులసభ డిసెంబరు౧౬వ తేదీన ఆమోదముతెలిపెను– ఆస్ట్రేలియారక్షణకును, శత్రువుతో యుద్ధము చేయుటకును అవసరమగుచర్యలనన్నిటిని తీసికొనుటకును పార్లమెంటు వాగ్దానముచేసినది.

మంత్రి ఎవాట్‌గారు సభలో ఉపన్యసించుచు "జపాను బ్రిటనుపై యుద్ధంప్రకటించకాకే జపానుపై రష్యా యుద్ధంప్రకటించవలెనని ఒత్తిడి తెచ్చుకొనవలెనని ఆస్ట్రేలియా కోరుటలేదు– ఆస్ట్రేలియా ప్రోద్బలపరచెను–అట్టిఒత్తిడిలేదు నేను ఆలోచించుచున్నాను. జపాను తెలివితేటలుగల శత్రువు–చివరకు తూర్పురష్యాను కబళించుటకు ప్రయత్నించును–రష్యాలో జర్మనుసేనల ఉధృతము తగ్గినతరువాత రష్యా జపానుతో యుద్ధముచేసి బ్రిటనుకు తోడ్పడునని అనుకొనెదరు," అని చెప్పిరి–

సర్వరోగామృతం

(సిద్ధనాగార్జున కృతం)

శ్రీమాళవ్యాజీ సేవించిన కాయసిద్ధికల్పం, ఆయుర్వేదములో గొప్ప ప్రసిద్ధికెక్కిన వసంతకుసుమాకరం, రసయోగములలో మకరధ్వజం, సిద్ధమకరధ్వజం, చంద్రోదయాదులన్నిటికంటెను ఇదినూరురెట్లు అధికగుణము అతిశీఘ్రకాలములో చూపునట్టిదివ్యౌషధము. వాటిలో 1భాగమే బంగారము, రసగంధకములు మాత్రమే చేరును. ఇందులో అమందులన్నిటిసారము కలియుటయేగాక పైగా రెండుభాగములు బంగారం వెండి అభ్రకం అయస్కాంతం, లోహం, తామ్రం, వంగంపగడములు మంచిముత్యములు వగైరా 10రకముల భస్మములున్నూ, జీవనీయగణ ద్రవ్యములు (ప్రాణశక్తిని వృద్ధిచేసెడి) ఓషధులతో 30భావనలుగావింపబడిన సూర్యతాపశిలాజిత్తు (మొమ్యాయి) కహారిబా అంబరుమొదలగు గొప్పవిలువగలిగిన ద్రవ్యములును రాజమంత్రిలో సోమవిద్యకొరకు చెప్పబడినప్రకారం అష్టాదశ సంస్కారములుగావింపబడిన బలిజీరాదులును, త్రిదోషహరములైనట్టివియు. సర్వరోగములను నిర్మూలించునట్టివియు. మనసుకింపుగాను రాకుండ (పథ్యములేకుండ) చేసి, పోయినయౌవనమునుతిరిగి కలిగించి "శతాయుః పురుషః" యనుమహాసిద్ధుని వాక్యానుసారం 100 సం॥లు ఆయువుకలిగించునట్టి 110 రకములరసాయన ఓషధులతోనున్ను, వీర్యవృద్ధికల్గించెడి మహావృక్ష నిర్యాసములతోనున్ను ఒక సం॥ర కాలం (ఒకలక్ష అవర్తనలు) మర్దన గావింపబడినదగుటచే, స్త్రీలకు పురుషులకు బాలురకు వృద్ధులకు అరోగములకు నిరూపణలేకుండ ఎటువంటి దీర్ఘరోగమైనను, ఎంతకాలమునుండి వున్నదయినను, ఎవరికినికుదురనటువంటిదీర్ఘ, బంద మొండివ్యాధులైనను గ్యారంటీగా కుదురునని చెప్పినదిసేరు. ఈ సర్వరోగామృతము సిద్ధనాగార్జుని కక్షపుటి తంత్రములోనిదగుటచే అముద్రితముగనుక ఇప్పటికి వైద్యులెవరును కని విని యెరుగని అతిగోప్యమైన దివ్యౌషధము. ఇనుడుగతిరక్కి పశ్చిమాంబుధిలో ఉదయించితే ఉదయించుగాక. ఈమందుమాత్రము ప్రతిరోగమునకు క్షుద్రరోగములుగాయుకు మహారోగములు కుష్ఠు క్షయ వాతరోగములన్నిటికి గురితప్పకుండగా పనిచేసితీరవలెనుగదే. వీటిలో గుణమునుచూపి తీరవలెనుగదే యనిన్ని "శీతజ్వరాంతకం వనమండలనీతం" అంటారుగనకవారు ఇది 9 మండలములు సేవించినచో వార్ధక్యములో ఏరోగములురాకుండ పూర్వమువలె నారాపుత్రాది భోగములన్నియు యనుభవించుచు నిప్పుండేహముగ నూరు సం॥రములు జీవింపగలడని, ఈశ్వరసాక్షాత్కారసిద్ధుడును, అనిమాద్యష్టసిద్ధులనుపొందిన, సిద్ధనాగార్జునుడు ఘంటాపథముగా చెప్పియుండుటచే మేమింత గ్యారంటీగా చెప్పగలుగుచున్నాము.

1 మండలం (40 దినములు) మందు రు. 40 వి. పి 0-8-0 జవాబుకు బిళ్లలు పంపవలెను.

డాక్టర్ రత్నం అండ్ సన్స్ మెడికల్ హాల్

252 బి. మలకపేట, హైదరాబాదు-దక్కన్.

బుద్ధిమంతులగు తల్లులు యెల్లప్పుడు తమ పిల్లల శరీరారోగ్యము కోరుదురు

★

పిల్లలు సాధారణముగా అజీర్ణవ్యాధిచే గురియగుచుందురు. కాన ప్రతిదినమును వారల జీర్ణకోశమును సరియగుస్థితియందుంచవలెను.

ఇక్ఫాటోన్ శ్రేష్టమగుస్థిరసాయనపద్ధతులమీద సిద్ధముచేయబడిన నమ్మకమైన ద్రావకము. దీనినివాడుటచే పిల్లలజీర్ణకోశముమరియు ఆరోగ్యము చాలమంచిగాయుండును.

ఇట్టివి అనేకమందులు తయారగుచున్నవి

కాని ఇక్ఫాటోన్‌తో సరిరావు

దీనియందు వాటికంటె గుణమధికముగాయున్నను ధరమాత్రము ఏమాత్రము పెంచలేదు

ఇక్ఫాటోన్‌ను జ్ఞాపకముంచుకొనుడు.

Khan &son: ప్రతి స్థలమందు దొరుకును. సీసా 1కి ధర 1½ అణాలు

అఖిలభారతకాంగ్రెసునందును, యితరప్రదర్శనములందును ఆమోదముగల బంగారు వెండిపతకములు (100 యోగ్యతాపత్రములు పొందినది. సంవత్సరముల నుండియు)

డా॥ వాషర్ గోపాల్ ఎ౦ టైర్ సార్సపరిల్లా

వేలకొలదిమంది యిది మంచి రక్తశుద్ధి ద్రావకమని నిరూపించినారు. ఇది రక్తశుద్ధి చేయుటయేగాక వృద్ధిపరుచును, శరీరముపైనుండువల్లని మచ్చలను పోగొట్టును. చెడురక్తమువలన కల్గుబలహీనత, బద్ధకము, కండ్లమబ్బు, కాళ్లుచేతులు వాపు మొదలగు వాటిలోను, వాతమునందును బాగుగా పనిచేయును.

సీ॥ రు 1-4-0 పోస్టుఖర్చులు వేరు

ఏజంటు. **యం. డి. దత్తాత్రేయ అండ్ కో,**

షర్ఫాబజారు, రెసిడెన్సిరోడ్డు, హైదరాబాదు, -దక్కన్

బహిరంగలేఖ

శ్రీమాన్

శ్రీ. సత్యనారాయణాచారిగారికి

మహాశయా,

గోలకొండపత్రికలో ౧౧—౧౨—౪౧న ప్రకటితమైన ఉపవేదికలోనగు "విపరీతవ్యాఖ్యానము" అను వ్యాసమువ్రాశారు- మొదటినుంచీ చివరవరకు హాస్యంగాచూశాను. అవ్పటిపరిస్థితులకు మంచి విపరీతం మీవ్యాసంలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. స్వకపోలకల్పితముగు భావాలుమీరు వాంఛిస్తున్నారు. మందిరిగానిఅదియలుగుటకుసం ఘానికియ్యస్తంగావుంచేరాతిస్తుంచి. పంచములకు దేవాలయప్రవేశం కావలెనని గాంధీగారు అభిలషింపుమారిలో మాకోరిక-అని నేటికి తెలిసింది. సంకోచంలేక్కపోర్వం- మరిభావ మస్సుకురిసింది.

మీసలహాప్రకారం నేను యీవిషయంలో ఆచరించకపోతే నాకులజులుప్రతిపని ప్రతిఘటిస్తారు అనిమీరు నిర్ణయంగావ్రాశారు, మంచిది-అటువంటిపని చేయలేననిమిమ్మల్ని కోరుచున్నాను.

శ్రుతి, స్మృతులలోగాని, మహేశ్వరమాన్యగ్రంథములోగాని "పంచములుదేవాలయ ప్రవేశం చేయవచ్చును" అనుశ్లోకంమున్నదుకు మైనావుంటే చూపించగలరా? చూచితినందిస్తాను.

నాకుభిన్నముగ ప్రతిఘటించు గాఢోద్రేకము మీకున్నచో ఏడులలో కె.ఆర్ అండ్ సన్స్ వారిగిర్నిలోగాని లేక మీయుద్దేశముకొవ్పదగాని మీరంగీకారముగు అధ్యక్షునిసమక్షమున "బహిరంగసభ" (Public Meeting) జరిపినచో నేను వచ్చిమీవాదనను ఖండించగలను. లేక మీరుప్రకటించునటే నాదగ్గరకు వచ్చినచో నిరూపణనిచ్చుటకైనాసభజరుపగలను-అసభలో మనతెలివితేటలుపయోగించుకొనవచ్చును.

కాలిమునకుధరలు పెరిగియున్నపుడు-ఇట్టి సమయములో మనవాదోపవాదాలుసంపాదనలు అచ్చువేయుటకువినుగుకొనవచ్చునని ఈసభలద్వారా చర్చలుజరుపుటకుయీపద్ధతినిసూచించాను.

యాదగిరిలో పంచమదేవాలయమునకు ప్రతిష్ఠ జరుగలేదు-ఆగిపోయినది. ఈసంగతిమీకు ప్రత్యేకంగా తెలుపుచున్నాను-

నలుగురుకలిసి కొన్ని నైతిక సూత్రములచే సంఘాన్ని స్థాపించారు. ప్రాచీనమునుండి ఆచారాలకు ప్రాముఖ్యంగా మన హిందూమతంవర్తిస్తున్నది అందువల్ల నేటికిన్ని ఖండాంతరాల్లోనున్న మతానికి వచ్చినవిక్కి-ప్రాశస్త్యమున్నది. నేటికీవపనులు వానికి లేక అభినివేశాన్ని తిరస్కరించుకొని సంఘంసంస్కరించుట అస్పృశ్యతా నివారణం చేయుట మొదలగు గాంధీగారి కార్యములఫలించుటకు ప్రయత్నాలుచేస్తున్నారు.

కాని వారికృషి "ఉపరితేక్త్రనిశిష్ఠ" లోపనము"నకు వ్యర్థముగుచున్నది.

దీనికిమరల సమాధానము యీపత్రికలో తిరుగుప్రకటించినచో మందుకుతదుపరి కార్యక్రమాన్ని నేనుమరల సూచించగలను.

విశాలమగు హృదయంతో నైతిక-ధార్మిక-మతపద్ధతులు శిథిలంగాకుండా సంఘాభివృద్ధికి పాటుబడుట శ్రేయస్కరం,

పదుగురితోండరలలో కొంతసేపసమాధానమిచ్చుటకు వీలుకలుగలేదు-అలక్ష్యమైనది. దీనిప్రతిదినం కొరకే దివ్యవాణిపత్రికమూలాగా పంపాను.

"స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః" అనుభగవద్గీతోక్త్యనుసారంగా ఉత్తమమగునదికదా అలక్ష్యము కాని సంఘ శ్రేయస్సుకు పాటుబడుట పార్థ్యకులక్షణం. ఇప్పటికీ లేఖ చాలాపెరిగింది ఇక సెలవు.

శ్రీ. పద్మనాభశాస్త్రి

పోచన్నపేట (ఆలేరు)

నేను జెర్మోలిన్ సబ్బునే యుపయోగింతును. ఎందుకనగా—ఈ సువాసనయుక్తమైన సబ్బు శీఘ్రముగా లేపి చర్మమును మృదువుగా చేయును. ఆరోగ్యమైన ఛాయను యిచ్చును.

...రక్తకణములకు రాకుండా, నమూనా సమీపమున చేరి మంచిని పుట్టించు పోషణము చేయును.

...శ్రేయస్కరమైనది ఆరోగ్యకరమైన సువాసనగలది.

జర్మోలిన్

ఔషధయుక్తమైన టాయిలెట్ సబ్బు

చర్మవ్యాధులనుపోగొట్టి, చర్మమును రక్షించును. ఒకబిళ్లనువాడిచూచి చూడుడు.

Note:—

TOILET SOAP

ఆబిడ్‌రోడ్డులో నిపెద్దదుకాణము

అన్ని కులములకు, అన్ని తెగలకు

అన్నిదర్జాలకు, అన్నికోర్కెలకు

అన్ని అవసరాలకు, అన్ని సమయములకు

స్త్రీలకు, పురుషులకు

అన్ని రకముల వస్త్రములు దొరుకును

వెలలు తక్కువలో తక్కువ.

అక్బర్ (బదరు)

టెలిఫోన్ 3218

ఆబిడ్‌రోడ్డు హైదరాబాదు,

Saba &Co

మలేరియా

భీతికొల్పు జబ్బును నిర్మూలముచేయుటకు

జాండు

(ట్రేడు మార్కు)

మలేరియామిక్స్చర్ ఉపయోగించుడు

దీనిని వాడుటచే శీఘ్రకాలములో ఈవ్యాధి సమూలముగా నివారణయగును.

జాండు ఫార్మాస్యూటికల్ వర్క్సు లిమిటెడ్-బొంబాయి

నైజాం రాష్ట్రపు ఏజంట్లు:

డి. జె. పారిఖ్ అండుకో-సికింద్రాబాదు (దక్కన్)

శ్రీరాజగోపాలాచారి గారిలో మార్పు

శ్రీప్రకాశంపంతులుగారి విమర్శ

మద్రాసు, డిసెంబరు ౧౪

శ్రీప్రకాశంపంతులుగారు శ్రీ రాజగోపాలాచారి గారి ఉపన్యాసమునుగూర్చి యీక్రిందివిధంగా ఒకప్రకటనచేసిరి.

గత ౧౫ నెలలనుండి అనగా సత్యాగ్రహోద్యమము ప్రారంభమువుటుండగనున్ను, తిరుచినాపల్లి జైలులో ఖైదీలుగనున్నప్పుడున్ను దరిమిలావిడుదలైనతరువాతనున్ను కూడ నామిత్రులు శ్రీ సి-రాజగోపాలాచార్యులుగారున్ను వారిసహా సహమంత్రులుకొందరున్ను చేయుచుండిన పనులన్నియు ఎరిగియున్న నాకోటివానికి నిన్నవారిచ్చిన ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసము ఎంతమాత్రం ఆశ్చర్యం కలిగించదు. కాంగ్రెసు ఉద్యమాన్ని తలక్రిందుచేయడానికి గాను జైలులోపల జైలుబయటకూడ ఇన్నాళ్ళనుండి చేయబడుచున్నకృషి యావత్తు నేటికి ఈ ఉపన్యాసరూపంగా ప్రత్యక్షమైనది. హింసకంటె అహింసయెక్కువదని లోకానికి బుజువుచేయబడుచున్న ఈసమయంలో శ్రీరాజగోపాలాచార్యులుగారు గాంధీగారిని, కాంగ్రెసును, అహింసాతత్వాన్ని ఒక్కతోపు త్రోసినారు ప్రపంచచరిత్రలో జరిగిన ఘోరవంచనలలో దీనినిమించినదిలేదు.

జైలునుండివిడుదలైన ఈరెండునెలలపై చిలుకునుండిదీక్షగా మౌనవ్రతం అవలంబించిన శ్రీరాజాజీగారు ఇప్పుడైన ఈవిధముగ బయటపడినందుకు దేశమెంతో వారికికృతజ్ఞత చూపవలసియున్నది. శ్రీరాజగోపాలాచార్యులుగారు తమ బలమునుగూర్చి పొరబాటుగ ఆలోచనచేసుకొనియున్నారు. వారికిని వారిఅనుచరులకునుకూడ భ్రమవీడుటకు ఎంతోకాలంపట్టదు. దేశంయావత్తు గట్టి అండగనుమహాత్మునిపక్షమువచ్చి నిలబడగలదు.

పునరారోగ్యము

జమ్ముసెంకటరమణయ్యగారి

లివర్ క్యూర్

బిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధుల చికిత్సలో అలక్ష్యము చేయుటగాని, అలక్ష్యము చేయుటగాని, ప్రాణనీకరము. వ్యాధియొక్క మొదటి చిహ్నములు తెలిసిన వెంటనే 86సం॥లుగా ప్రఖ్యాతి పొందిన యీఅమోఘ ఔషధమును ఉపయోగింపుడు.

ప్రతి మందుల షాపులోను దొరుకును; లేదా యీదిగువ విలాసమునకు వ్రాయుడు.

జమ్ము వెంకటరమణయ్య & సన్సు,

1/1, బ్రాడిస్ రోడ్, మైలాపూరు, మద్రాసు.

ఇంకను:- బొంబాయి, కలకత్తా, లక్నో, బెంగుళూరు, తిరుచునాపల్లి, విజయనగరములందు కూడ ఆఫీసులు గలవు.

మన తరీ సేద్యము

(ఒక రైతు కథనము)

ఎకర్యొక్క వకారాదు. పొలము పలితము కొరకేలు బల అరకుదార్ల పెట్టుబడిపోగా యెకరు ౧౦౪ం చొప్పున ౫౦ం (అయిదు పుట్ల అరుదుతూములు) వడ్లు ఫలించును.

సేద్యవ్యయము

యెనిమిది నాగండ్లతో పాకాలకు నేలలో పొలము పారకమునకు—

పోకనాగటికి పోకదినముకూలి రూ. ౦-౫-౦
రానాగండ్లకు " " ౨-౧౦-౮
౧౬ నాగండ్లు ౩౦ దినములకు " ౭౦-౦-౦

కోతకు ౫ సేలు పొగింపవలసియుండును— పోతలకు మగ్గురు మనుష్యులు, ౧౨ రోజులు ప్రతిదినము కారకెను.

ముగ్గురు మనుష్యులకు (ప్రతిదినము మనిషికి ౧౦(౭-౫ చొప్పున)	రు-౮-౦
౧౨ రోజులకు (జతకు ౧-౦టికి ౧౦(౭-౮ చొప్పున)	రు౧-౦-౦

కోతవ్యయము ప్రతిదినము	రు ౧-౮-౦
" ౧౫ దినములకు	రు-౨-౫-౦-౦
పొలముపారకమునుగురించిన వ్యయము	రు౭౦-౧-౦
కోతపారకమువిషయము	రు-౨-౫-౦-౦
కొత్తలుండరేమునోటరములకు ౧౬ మందకు	రు-౨౭-౦-౦
విత్తనములకు ౧౨(౭-౮ తూములు వేల్లకూములకు)	రు౭-౨-౦-౦
కలుపు తాటులు తిండలగునది	రు౫౦-౦-౦
కావిళ్ళాడి తీయుట తిండలగునది	రు-౨౦-౦-౦
పనిముట్లు, కాలి తిండలగు మిత్ర వ్యయములు	రు-౨౪-౦-౦ / రు-౨-౦-౦
మొత్తమువ్యయము	౭౬౦-౦-౦

ఆదాయము.

కోతకేలు, బలబదార్ల పెట్టుబడిపోగా మిగిలినది (పదిహేను తూములు) యెకరు యొకరముకు మొత్తము పంట ౫౦ం

ధర పుట్టికొక్కింటికి ౧౦౦-౦-౦
మొత్తము ఆదాయము ౫-౨౫-౦-౦
రైతుకువ్యవసాయవ్యయము పోగా రు౫౫-౦-౦ మిగిలిన దబ్బు.

సర్కారు పన్నులు యెకరమునకు రు౨-౧౫-౦ తోకలు ఫండు కలుపుకొని.

(ఇందులో ౨-౩-౦-౦ యేగిలీ-౦-౦ చొప్పున -౧౫-౧లోకల్ ఫండు)

రైతు పన్ను లు చెల్లించినతర్వాత కలిగినవష్టము రు౧౧-౧౫-౦

పదిసంవత్సరములలో నిపరుమాత్రమే వడ్లధర పుట్టికి ౧౦౦-౦-౦ వుండెను. ఇదివరకు వివరించిన ప్రకారము గత పదిసంవత్సరములలో సగటుధర పుట్టికి ౭౦-౦-౦కం టె యెక్కువ కాలేదు— యీ ధర ప్రకారము లెక్కిస్తే,

మొత్తము ఆదాయవ్యయము— రు౭-౨౦-౦-౦
మొత్తము వ్యవసాయము రు౭౬౦-౦-౦
సర్కారు పన్నులు గాక రైతుకు కలిగిననష్టము, రు ౫౦-౦-౦

సర్కారు పన్నులు చెల్లించినతర్వాత రైతుకు కలిగిన నష్టము

రు ౫౦-౦-౦
రు౨-౧౫-౦
———
౧౧౨-౧౫-౦

దీనివలన రైతు క్లేశములు స్పష్టమవుచున్నవి. అన్ని విధములుగను బాధలు పడుచు పుడాసపన్ను కలిసి కొంటు ప్రభుత్వమువారి విధియని వీలను— భూసార పన్నులో మైనను దించినమార్పులు చేయుట అత్యవసరము—నీరు పారకము పొలముల కే౨-౦-౦ మించకుండ పన్నుల విధించుట, కాల్వ పారకములను పుణానుధారాలో తక అత్యధికముగు పునాసధారా లను అన్నిరకముల బావులకు, అప్పుట్టు లోపల వెలలను దోలాటి నిర్బంధను తీక, పేరలము పునాద ధారాలు తీయకోనుట. ఇదేకాక పోక అత్యవసర మగుమార్పు, వరిపొలములను పంవత్సరమునకు ఒక సారికంటె యెక్కువ సేద్యము చేయుటకు నిర్బంధించకపోవుట, పోకపంటఫలించినతర్వాత రైతు యిష్టపడితే, రెండవసారి సేద్యము చేసుకొనవచ్చును. ప్రస్తుతశాసనములో యీలాటి యేర్పాటు లేనందున, రైతులకు, ముఖ్యముగా పెద్ద చెరువుల ప్రాజెక్టు ల క్రింద, భాలనష్టము సంభవించుటయేగాక, యీ పేటభూములు నిస్సారమగుట మనము చూచుచున్నాము.

———

వైస్రాయి ప్రాతప్రకటన పునశ్చరణ

కలకత్తా, డిసెంబరు ౧౫.—

"ఇప్పుడు విశ్వమానవ చరిత్రలో విషమతమమైన ఘట్టం యేర్పడినది కనుక భారతదేశంలో వివిధ పక్షాలవారు తమ అభిప్రాయభేదాలను మరచిపోయి విశ్వమానవ హితార్థముగ కలిసి పనిచేయ గోరుచున్నాను—ఇప్పుడు ప్రపంచంలో ప్రబలతములగు దేశాలన్నీ ప్రభుత్వంత మైనయుద్ధంలో తగులుకొని వున్నవి దీని ఫలితమును పపంచమందంతట మానవజాతియావత్తుకూడ అనేక శతాబ్దాలవరకూ అనుభవింపవలసివుండును—ఇప్పుడు జపానువారు ప్రారంభించిన యుద్ధం ఇండియాకు మిక్కిలి దగ్గరలో జరుగుచున్నది కనుక టిటీగా భారతీయులు కేవలం ప్రేక్షకులుగానే వుండవీలులేదు. ఈ యుద్ధములో జయము కలిగితేనే భారతదేశ భావి క్షేమము నమ్మకమగును—" అని వైస్రాయి లిన్లిత్గో ప్రభువు నేడు కలకత్తా వాణిజ్య సంఘమువారి సన్మానమునకు ప్రత్యుత్తరమిచ్చుచు చెప్పిరి.

౧౯౪౦ ఆగస్టు నాటి నా భారతస్వపరిపాలనమునుగురించి చేసిన ప్రకటన-వల్ల అన్నిపార్టీలవారు ప్రభుత్వమువారి కర్తవ్యమగు సహాయం చేకూరని అనుకొన్నానుగాని అట్లుజరుగలేదు—భావిభారత స్వపరిపాలనమునుగురించి బ్రిటిషు ప్రభుత్వమువారిదివరకు చేసిన వాగ్దానములను యిచ్చిన గ్యారంటీలను తెల్లడించిన ఉద్దేశాలను దృక్పథమును నేను ౧౯౪౦ ఆగస్టు ప్రకటనలో తెల్లడించానుగా—అవన్నియు యిప్పుడుకూడా ఉన్న వి—నాకార్యసమితిలో కొత్త కాళ్ళను చేర్పుటచాలా ముఖ్యమైనవిషయము నాకార్యసమితి యిప్పుడు అధికారయు ప్రాముఖ్యము చాల అధికము యినది—ఇట్లే అన్ని రాష్ట్రాలలోనుకూడ సమర్థములైన ప్రభుత్వసమితులు యేర్పడును—ఈ సమితులు విజయమునకై గట్టిప్రయత్నములను చేయగలవు బ్రిటిషు కామన్వెల్తులో యితర అధినివేశాలతో సమానమైన స్థానము యిండియాకు కూడ కలిగేట్లు చేయుటయే ప్రభుత్వమువారి ముఖ్యాశయము.

ఉద్దేశించిన ప్రకారం యుద్ధానికి పూర్వం యిండియాలో ఫెడరేషను యేర్పడనందుకు నేను చాలా విచారించుచున్నాను

———

ఫ్రాన్సులో ౧౦౦ మందికి తుపాకులతో మరణదండన

ఫ్రాన్సులో జర్మనులు ఆక్రమించినభాగమందు జర్మను సైనికాధికారులను కొందరు జనులు తిరుగబడుచు చంపుచున్నారు— ఇటీవల ఇట్టి వ్యక్తులచే కొందరు జర్మను సైనికాధికారులు హతులయినారు— అందుకుగాను ప్రతిక్రియగా జర్మనులు తమ ఆక్రమణలోనున్న రాజ్యాలలోని యూదులందరిపై ౧౦౦౦ కోట్ల ఫ్రాంకులు అపరాధపు పన్నులు వేయుటకును, అనేకులను కమ్యూనిస్టు యూదులను రష్యారంగమునకు పంపుటకై తరలించుటకును, ౧౦౦ మంది యూదులను, కమ్యూనిష్టులను, ఆరాజకులను తుపాకులతో కాల్చి చంపివేయుటకును తీర్మానించబడినదని - ఇది ఫ్రెంచి ప్రభుత్వమువారు జర్మను అధికారులకు తెలిపినారు.

———

Golkonda Patrika

Volu 16 — No 64 | Published on every Monday and Thursday Hyderabad Dn. | 22—12—1941

సంపూర్ణస్వాతంత్ర్యము కావలెను

అమెరికా ఉపన్యాసముపై పండిత నెహ్రూ విమర్శ

బొంబాయి డిశంబరు ౧౭

"ఇండియాలో బ్రిటిషు ప్రభుత్వాధికారము పర్యవసానమగుటకు భారతీయుని సహకారమును సహింపరాదని" అని అందులో అమెరీ గారు గావించిన ఉపన్యాసమును విమర్శించుచు నేడి పత్రికలకు పండిత నెహ్రూగారు చెప్పినారు మరియు వారిట్లు చెప్పిరి —

అమెరీగారు కోటపోటుగా చెప్పుచున్న మాటలలో నాకెంతమాత్రము శ్రద్ధలేదు క్రాంవెల్ మాటలను శ్లాఘించుచు అమెరీగారు క్రొమన్న సభలో చెప్పినట్లు "మీ పరిపాలనము చాలును, ఇంక వెడలిపొండు" అని అమెరీగారికి ప్రత్యుత్తరమీయవలెను.

పూనా తీర్మానములను మరలగావింపవలెనని కొందరు, మరికొందరు సూచనను గావింపవలెనని యితరులు చెప్పుచున్నారు. పూర్వ మెప్పుడో చేసిన నిర్ణయము తిరిగి యిప్పుడు చేయుటయంతయు నాకవసరము లేదు. దేశములో కలిగిన మార్పులను విచారించి రాజకీయ నేతలు నిర్ణయము గావింపవలెను. గాంధీగారు ప్రకటనగావించిన సూచనలే యిప్పుడు కట్టుబడి యుండవలసినది. ఇప్పుడు నాకు కావలసినది సంపూర్ణస్వాతంత్ర్యము.

"ఈ ౧౫౦ సంవత్సరములలో బ్రిటిషువారు మనదేశములో చాలాకార్యములు చేసిరి. ఇవన్నియు మనకు జ్ఞాపకమున్నవి. ఈ ౧౫౦ సంవత్సరములు మాటిమాటికిని ఇటీవలవారు మనతో మనకు కలతలు పెట్టుచును ద్రోహము చేసిరి. దీనివలన మనము అవస్థపడుచున్నాము.

భారతదేశము బ్రిటనుతో సహకారము చేయవలెనని వారు కోరుచున్నారు. నేను బ్రిటిషు ప్రభుత్వమునకు భారతీయుల ఆగ్రహము పూర్వముకంటె చాల తీవ్రమైయున్నది. ఈ సంగతి మనకు తెలిసిన విషయమే. కాని భారతీయుల ఆశలు కనుగొనిన వారు లేరు. ఇంగ్లాండులో ప్రజలు మనవిషయమై ఇంకను తెలిసికొనవలసి యున్నది" అని నెహ్రూగారు చెప్పిరి.

* * *

వైస్రాయిగారి విజ్ఞప్తి

శ్రీ రాజగోపాలాచారిగారి విమర్శ

ఢిల్లీ, డిశంబరు ౧౯

శ్రీ రాజగోపాలాచారిగారు జైలునుండి విడుదలై ఢిల్లీకి వచ్చిరి. వీరి పంటి బాధవల్ల కలిగినది. అందువల్ల కొద్ది రోజులు ఢిల్లీలో వుండదలచిరి. కలకత్తాలో వైస్రాయిగారు చేసిన ఉపన్యాసమును గురించి రాజగోపాలాచారిగారిట్లు చెప్పిరి —

యుద్ధ విషయమై భయంకర విజృంభణమును భారతీయులిట్టి దూరంగా నిలబడి చూచుచుండ వీల్లేదని వైస్రాయి గారన్నారు. కేవలము దూరముగా నిలబడి చూచుచుండవలసిన స్థితిలో భారతీయులనువుంచుటకు కారకులు వైస్రాయి గారును యీ వైస్రాయిగారితో వున్నవారే కారకులైనప్పుడు ఇప్పుడు వైస్రాయిగారిట్లు అడ్డుగా ఏమి లాభము చేకూర్చగలిగిరి. తీవ్రముగా జరుగుటకు

భారతదేశంలో వున్న అశేష ప్రజలను యీయుద్ధంలో పూర్తిగా కలుగజేసుకొనుటకు గాను అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గసభ్యులు ఆగస్టు రెండు ఏకగ్రీవముగా పూనాలో ఒక తీర్మానము చేసి ప్రభుత్వమువారికి తెలియజేసిరి. ప్రభుత్వమువారా సూచనను తిరస్కరించిరి. తరువాత ౧౯౪౦ ఆగస్టు ౮వ తేదీని వైస్రాయి చేసిన ప్రకటనలో మరొకవిధమైన సూచనలు చేయబడెను. పూనాలో భారత కాంగ్రెసు సంఘమువారు ఏకగ్రీవముగా చేసిన సూచనను అంగీకరించి ఆ ప్రకారము మనఃపూర్వకముగా పనిచేసియుండినయెడల ఇండియా స్వరూపంలోనే అత్యధికమైన మార్పు కలిగి వుండును. ఇప్పుడు కలిగిన పరిస్థితులు ఇండియాలో కలిగేవుండవు. ఆస్థితిలో జపానువారు యుద్ధము ను ప్రకటించినట్లయితే నూతనపరిస్థితులు కలిగి వుండెనని ప్రజలీలాగు భయభ్రాంతులగుట కలిగే దేకాదు. బర్మా ప్రజలందరు అడవులలో వున్న వారు గ్రామాలలో వున్నవారు పట్టణాలలో వున్నవారు కూడా శత్రువులతో పోరాడవలెనని బర్మాగవర్నరు బర్మా ప్రజలకు ఒక విజ్ఞప్తి చేసినాడు. ప్రజల సంపూర్ణ విశ్వాసమునకు పాత్రులైన నాయకులు ధైర్యముతో యిటువంటి విజ్ఞప్తిని చేసినప్పుడు తప్ప యేదేశములోనైనను ప్రజలందరు శత్రువులతో యుద్ధంచేశారా? విదేశీయులైన సివిలు సర్వీసు వుద్యోగులు అజ్ఞాపించినంతమాత్రంచేత ఏదేశంలోని ప్రజలు ప్రతియింటిలోను ప్రతిఅడవిలోను సామూహికముగా శత్రువులతో చాటుమాటు యుద్ధాలను చేసివుండలేదు.

కాని వెనుక జరిగిన పొరపాటులను గురించి యిప్పుడాలోచించుటవల్ల ఏమియు లాభములేదు. మనగతంలో ఆగస్టులో చేసిన ప్రకటనవల్ల కలిగిన సమస్యల దృష్ట్యా పరిష్కారము లభించలేదని యీనెల ౧౪వ తేదీని కలకత్తాలో ఉపన్యసించుచు వైస్రాయి ఒప్పుకున్నాడు. వైస్రాయి ప్రకటనవల్ల రాజకీయ పార్టీలవారు ప్రభుత్వము వారికి సహాయము చేయలేకపోవుటకు అసలైన కారణములను రాజ్యాంగవేత్తయైన వైస్రాయి తెలుసుకోవలెను. వాటిని తొలగించుటకు గట్టి ప్రయత్నము చేయవలెను.

బ్రిటిషు ప్రభుత్వము వారికిని భారతీయులకును గల అభిప్రాయభేదాలు కుటుంబసంబంధమైనవి కావు. భారతీయులు వీని మరచిపోవలెను. మిక్కిలి ప్రమాదకరమైన ప్రస్తుత సమయము లో కూడా బ్రిటిషువారు ఉదారభావముతోను ధైర్యంతోను పనిచేయుటకు సిద్ధముగా లేకపోతే యీ అభిప్రాయభేదాలు తొలగవు. ప్రజాస్వామ్యవాదివృక్షంతో కాకుండా ధీరుడైన యుద్ధవీరుని దృక్పథంతో బ్రిటిషు ప్రభుత్వమువారిప్పుడు పనిచేస్తేగాని యిప్పటివరకు యిండియాలో సామ్రాజ్యంగా నేపరిపాలించిన విషయమును వారు స్థిరపరచుకోలేరు."

నెహ్రూ రాజాజీల ఉపన్యాసాలచే గవర్నరుకు సంతోషము

మధ్యరాష్ట్ర గవర్నరు గారు డిశంబరు ౧౯వ తేదీన నాగపూరులో జిల్లా యుద్ధసమితిలో ఉపన్యసించుచు యీయుద్ధంలో పాల్గొనరాదను వైఖరి ఆమెరికాలో అదృశ్యమైనట్లే యీదేశములోను తొలగిపోగలదనియు, ఈమార్పు జరుగుచున్నది. రాజగోపాలాచారి పండిత జవాహర్లాలు గారల ఉపన్యాసాలే నిదర్శనములనియు చెప్పిరి.

జపాను విమానాల దాడి

ప్రజలభయాందోళనము కలకత్తా

కలకత్తా, డిశంబరు ౧౯

"జపానువారి విమానదాడులవల్ల బీహారు రాష్ట్రానికి ప్రమాదం కలుగవచ్చునని బీహారు ప్రభుత్వమువారు ప్రకటించిరన్న వార్త కేవలం అసత్యము, మేమీలాగు ప్రకటించి వుండలేదు" అని బీహారు ప్రభుత్వమువారు ప్రకటించినారు.

కలకత్తానుండి వందలకొలది ప్రజలు వెళ్లిపోవుచున్నారు. రెండు రైలుస్టేషనుల వద్దను కాలిబండి పోవడానికి సాధ్యం కాకుండా ప్రయాణీకులు వందలకొలది స్టేషనుకు వెళ్లుచున్నందున సామాను బాధ్యత వారిమీద బండ్లకంపెనీలను పూర్తిగా నిలిపివేసిరి.

యుద్ధంవల్ల కలకత్తాకు ప్రమాదం కలుగవచ్చునని ప్రభుత్వమువారు త్వరలోనే ప్రకటింతురేమో అనుసంశయంవల్ల ౧౯౪౨ జనవరిలో జరగవలసిన పరీక్షలన్నిటిని నిలిపివేయుటగురించి కలకత్తా విశ్వవిద్యాలయము వారాలోచించుచున్నారు. ఈ ప్రదేశంలో ౧౯౪౨ కలకత్తాలో అన్ని కళాశాలలను పాఠశాలలను మూసివేయవలెనని అధికారులను కోరుటను గురించి కూడా విశ్వవిద్యాలయం వారాలోచించుచున్నారు.

Printed and Published by G Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn Editor S Prathapa Reddy B A B L